


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 24 సెప్టెంబర్ 2025 పేజీలు 13

# "కౌన్ బనేగా జూబ్లీహిల్స్‌కా బాద్‌షా"

- ప్రతిష్టాత్మకంగా మారిన 'జూబ్లీహిల్స్' ఉప ఎన్నికలు
- చాకచక్యంగా పావులు కదుపుతున్న ప్రధాన పార్టీలు
- అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగులు







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక సమీపిస్తున్న తరుణంలో ప్రధాన రాజకీయ పార్టీల్లో హడావుడి మొదలయ్యింది. జూబ్లీహిల్స్ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని అన్ని ప్రధాన పార్టీలూ చాకచక్యంగా పావులు కదుపుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ ఉప ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కావడంతో దీనిని ఎలాగైనా తిరిగి దక్కించుకుని పరువు నిలుపుకోవాలని ప్రయత్ని స్తుండగా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎలాగైనా జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానాన్ని హస్తగతం చేసుకోవాలని చూస్తోంది. మరోవైపు బీజేపీ కూడా ఆచి తూచి వ్యవహరిస్తూ జూబ్లీహిల్స్ కోటపై ఈసారి కాషాయ జెండా ఎగరే యాలని ప్రయత్నిస్తోంది. అందుకోసం పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేసుకు ంటోంది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహె చ్ఎంసీ) ఎన్నికలకు ముందు జరుగనున్న ఉప ఎన్నిక కావడంతో, ఈ ఉప ఎన్నిక అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఎన్నిక ప్రభావం రాబో యే గ్రేటర్ ఎన్నికలపై ఉండనున్నందున అన్ని పార్టీలూ ఈ ఎన్నికలో

మిగతా 2లో

## కలసికట్టుగా పని చేద్దాం..
# విజయాన్ని సాధిద్దాం

- శ్రీనగర్ డివిజన్ ఇంచార్జ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ రమణ
- యూసఫ్‌గూడ పార్టీ కార్యాలయంలో శ్రీనగర్ డివిజన్ బూత్ స్థాయి సన్నాహక సమావేశం



ఉప్పల్, మేజర్‌న్యూస్ : యూసఫ్‌గూడ డివిజన్(పార్టీ కార్యాలయం): మనమందరం కలసికట్టుగా పని చేసి త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయాన్ని సాధిద్దామని శ్రీనగర్ డివిజన్ ఇంచార్జులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ రమణ అన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు, దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మంగళవారం యూసఫ్‌గూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీనగర్ కాలనీ డివిజన్ స్థాయి సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బూత్ స్థాయి ఇంచార్జిలకు దిశా నిర్దేశం చేశారు.

మిగతా 2లో

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు
# సేవా పతకాలు




### సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో పథకాలు అందజేసిన సీపీ అవినాష్ మొహంతి

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి మంగళవారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాల యంలో సీపీ అవినాష్ మహంతి సేవా పథకాలు అందజేశారు. ఈ సందర్భ ంగా సీపీ మాట్లాడుతూ%'%' ప్రజా రక్షణ, విధి నిర్వహణలో అసా మాన్య మైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందికి గుర్తింపు నిచ్చేం దుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పథకాలు ఇస్తాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు, కొత్త సంవత్సరంలో ఈ పతకాల ను అందజేస్తుందన్నారు.

## కేబీఆర్ పార్కు ప్రాజెక్టు పనులు
# సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలి

- భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి
- క్షేత్ర పరిశీలనలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులకు ఆదేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : గ్రేటర్ హైదరాబాద్ లో ట్రాఫిక్‌కు చెక్ పెట్టేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెచ్ %-% సిటీ పనులను సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని, పనుల గ్రౌండింగ్ సాధ్యమైనంతర త్వరగా ప్రారంభించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కమిషనర్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) భాస్కర్ రెడ్డి, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య తో కలిసి జూబ్లీహిల్స్ రోడ్ నం.2 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు కేబీఆర్ పార్కు ప్రాజెక్టు భూ సేకరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.హెచ్ %-% సిటీ లో కీలకమైన కేబీఆర్ పార్కు ప్రాజెక్టులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టుపక్కల ఏడుకీలక జంక్షన్లలో రాబోయే రోజుల్లో 4.6 కి.మీ పొడవు గల ఫ్లైఓవర్లు, 2.8 కి.మీ అండర్‌పాసులు నిర్మించనున్నారు. వీటితో నగరంలో అత్యంత రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ప్రవాహం సులభతరం అవ్వడంతో పాటు, రద్దీ గణనీయంగా తగ్గనుంది. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ వి కర్ణన్ కేబీఆర్ పార్కు ప్రాజెక్టు గ్రౌండింగ్ కు జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లు, ఇంజనీరింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పనుల గ్రౌండింగ్ వేగంగా చేపట్టడమే కాకుండా, పనుల అమలులో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పనులు జరిగే సమయంలో ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

# "కౌన్ బనేగా జూబ్లీహిల్స్‌కా బాద్‌షా"

**మొదటి పేజీ తరువాయి :** గెలిచేందుకు సర్వశక్తులూ ఒడ్డబోతున్నాయి. పార్టీల ప్రచారం ముమ్మరం...అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగులు ఈ నేపథ్యంలో ఇప్పటికే బీఆర్ఎస్ తమ పార్టీ అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పేరును పేర్కొంటూ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా డివిజన్ల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిత్యం సమావేశాలు ఏర్పాటు చేయడం, ప్రజలతో మమేకమై ముందుకు సాగుతోంది. మరోవైపు సభలు, సమావేశాలతో నియోజకవర్గంలో అధికార పార్టీ కాంగ్రెస్ హవా కనిపిస్తోంది. తరచూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతోపాటు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో మీటింగులు ఏర్పాటు చేస్తూ ఎన్నికకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే నియోజకవర్గంలో జరిగిన పలు కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు, నియోజకవర్గ ఇంచార్జిలు హాజరవడమేగాక, తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తుండడం కనిపిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నిక ప్రభావం రాబోయే గ్రేటర్ ఎన్నికలతోపాటు, రాష్ట్రం మొత్తం పార్టీ పరిస్థితిపై పడనున్నందున ఏదేమైనా జూబ్లీహిల్స్‌లో గెలిచి తీరాలని అధికార కాంగ్రెస్ ప్రెస్టీజియస్‌గా తీసుకుంటోందనే విషయం అర్థమవుతోంది. అయితే అభ్యర్థి ఎంపిక విషయంలో అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తోంది. ఎవరిని నిలబెడితే గెలుస్తాం...ప్రజల్లో ఎవరికి చరిష్మా ఉంది...ఇలా అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని ఆచితూచి అడుగులు వేస్తోంది. అయితే ఇప్పటికే పలువురు నాయకులు మాత్రం తామే ఎన్నికల బరిలో నిలిచేదన్నట్లుగా ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో నియోకవర్గంలోని అన్ని చౌరస్తాల్లో భారీ కటౌట్లు, అన్ని బస్తీలు, కాలనీల్లో ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లతో నింపేస్తున్నారు. వీరిలో ముఖ్యంగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, మాజీ మంత్రి కుటుంబానికి చెందిన విజయలక్ష్మి తదితరులతోపాటు మరికొందరు తమ సత్తా చాటేందుకు తంటాలు పడుతున్నారు.

**సత్తా చాటేందుకు కమల నాథుల ప్రయత్నాలు...** ఇక కమల నాథలు కూడా ఈ ఎన్నికల్లో తమ సత్తా చూపించడానికి ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి నినాదంతో ఎన్నికలకు వెళ్లిన బీజేపీ తెలంగాణలో కేవలం 8 స్థానాలకే పరిమతమైన సంగతి తెలిసిందే. ఇక గ్రేటర్ పరిధిలో బీజేపీకి ఒక్క స్థానమే దక్కింది. అందుకే ఈసారి ఆచితూచి వ్యవహరించి జూబ్లీహిల్స్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో నిలిపేందుకు సరైన అభ్యర్థికోసం కమల నాథులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ క్రమంలో ఈ ఉప ఎన్నికల బరిలో నిలిచేందుకు పలువురు నేతలు టికెట్ ఆశిస్తున్నారు. వీరిలో ప్రధానంగా బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలాగైనా పార్టీ పెద్దల్ని ఒప్పించి టిక్కెట్ సాధించి జూబ్లీహిల్స్ స్థానాన్ని గెలుచుకోవాలని కిలారి మనోహర్ కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పార్టీ మహిళానేత జూటూరి కీర్తిరెడ్డి కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా, గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి లంకాల దీపక్‌రెడ్డి సైతం టిక్కెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీపక్‌రెడ్డికి ఇటీవలే పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. వీరితోపాటు మరికొందరు నేతలు కూడా బీజేపీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని అన్ని ప్రధాన పార్టీలూ పావులు కదుపుతున్నాయి. అయితే చివరికి ప్రజల ఆశీర్వాదం ఎవరిపై ఉంటుందో...'జూబ్లీహిల్స్ కా బాద్‌షా' ఎవరు కానున్నారో వేచి చూడాల్సిందే.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు సేవా పతకాలు







**మొదటి పేజీ తరువాయి :**122 మంది పోలీసు సిబ్బందికి పతకాలు అందజేశామన్నారు. ఇందులో 35 నూతన సంవత్సర పతకాలు, 87 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పథకాలు అందజేశామన్నారు. వీరిలో కానిస్టేబుల్ నుంచి ఏడీసీపీ ర్యాంక్ వరకు ఉన్నారన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వహించడం, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎలాంటి రిమార్కులు లేకుండా పథకాలు స్వీకరించడం ఆనందదాయకమని, ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావం, మంచి ప్రతిభ కనబరిచి, ప్రజలకు పోలీసు వారి సేవలను అందించాలని అన్నారు. అదేవిధంగా పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా విధులు నిర్వహించాలని సీపీ సిబ్బందికి సూచించారు. రానున్న రోజుల్లో ఇంకా బాగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వం నుంచి మరిన్ని పథకాలు సాధించాలన్నారు. అలాగే ఇతర సిబ్బంది కూడా పతకాలు అందుకున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా పతకాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, అడ్మిన్ అదనపు డీసీపీ ఎఫ్. రెహమాన్, అడీసీపీ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఎస్‌కే షమీర్, ఇతర అధికారులు హాజరయ్యారు.

## గుండె సంబంధిత వ్యాధులపై నిరంతరం అప్రమత్తత అవసరం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతదేశంలో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని, గుండు సంబంధిత వ్యాధులపై నిరంతరం జాగ్రత్త వహించాలని ప్రముఖ గుండె వైద్య నిపుణులు, టచ్ హాస్పిటల్స్ కార్డియాలజీ వైద్యులు డాక్టర్ బి. రాజేష్ సూచించారు. ఈ మేరకు గుండె సంబంధిత వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ గుండె వ్యాధులు ముఖ్యంగా యువతలో ఈ సమస్య ఆందోళన కలిగించే స్థాయిలో ఉందన్నారు. వైద్య చికిత్సలు అభివృద్ధి చెందినప్పటికీ, గుండెను రక్షించు కోవడం వంటగది నుంచే మొదలవుతు ందని చెబుతున్నారు. రోజువారీగా మన ప్లేట్‌లో ఉండే పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, తక్కువ కొవ్వు ప్రోటీన్లు, ఆరోగ్యకర మైన కొవ్వులు ఇవే గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయా లేదా నిశ్శబ్ద ఒత్తిడిలో పెడతాయా అనే దానిని నిర్ణయిస్తాయ న్నారు. మంచి ఆరోగ్యానికి జీవనశైలి మార్పులు అవసరమని చెప్పారు. 2025లో గుండె ఆరోగ్యానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రెండు ప్రధాన ఆహార విధానాలు ఉన్నాయన్నారు. డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్ (డాష్) అనే విధానం పాటించాలన్నారు. డైట్ మరియు మెడిటరేనియన్ డైట్ రెండూ సంపూర్ణ ఆహారాలపై ఆధారపడి ఉన్నప్పటికీ, దృష్టికోణంలో తేడాలు ఉన్నాయన్నారు. డాష్ కఠినంగా అమలయ్యే విధానం, సోడియం (ఉప్పు)ని నియంత్రించడం, తక్కువ కొవ్వు పాలు, పప్పులు, సంపూర్ణ ధాన్యాలు, చికెన్ వంటి ప్రోటీన్లను ఉపయోగించడం దీని ముఖ్య లక్షణాలు అని, మరొక వైపు మెడిటరేనియన్ డైట్‌లో ఆలివ్ నూనె, చేపలు, గింజలు, పండ్లు, కూరగాయలు ప్రాధాన్యం పొందుతాయన్నారు. దీనిలో కుటుంబంతో కలసి భోజనం చేయడం, శారీరక శ్రద్ధ, తగినంత నిద్ర వంటి జీవనశైలికి సంబంధించిన అంశాలు కూడా భాగం అని చెప్పారు."పోషణం అనేది కేవలం కాలరీల గురించి కాదని, ఇది శరీరంలోని సంకేత మార్గాలు, ఇన్‌ఫ్లమేషన్ నియంత్రణ, దీర్ఘకాల అవయవ సంరక్షణ అవసరమన్నారు. ప్రణాళిక చేసిన ఆహారం కేవలం కొన్ని వారాల్లోనే రక్తపోటు తగ్గించగలదని, ఎల్ డీ ఎల్ కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది, మెదడు ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. దక్షిణ భారత రోగులకు స్థానిక ఆహార పదార్థాలు మునగ ఆకులు, కరివేపాకు, సజ్జ, రాగి, తాజా చేపలు వీటిని డాష్ డైట్ మరియు మెడిటరేనియన్ డైట్ కలిపి తీసుకోవాలని డాక్టర్ బి. రాజేష్ సూచించారు.

## కలసికట్టుగా పని చేద్దాం.. విజయాన్ని సాధిద్దాం

**మొదటి పేజీ తరువాయి :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని, మేము మీపై ఆజమాయిషి చేయడానికి రాలేదని, మీలో ఒకరిగా మీతో పాటు నడుస్తూ మాగంటి గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి మాగంటి సునీతమ్మ విజయమే లక్ష్యంగా కలిసిక ట్టుగా ముందుకు సాగుదామని సూచించారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జూబ్లీహిల్స్ ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, బూత్ స్థాయి నాయకులు, ఇంచార్జిలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ గౌడ్ లేని లోటు తీర్చలేనిది

### మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారులు దివంగత కొండకల్ శంకర్ గౌడ్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పేర్కొన్నారు.మంగళవారం దివంగత కొండకల్ శంకర్ గౌడ్ 11వ వర్ధంతి సందర్భంగా ఖాజాగూడ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో అంజమ్మ ,రమేష్ గౌడ్,శామ్లెట్ శ్రీనివాస్, బాలమణి, తాహెర్ ,మాధవి ,బురాన్ తదితరులు పాల్గొని శంకర్ గౌడ్ కు నివాళులు అర్పించారు.

## త్వరలో...వినాయక్ నగర్ యుపీహెచ్‌సీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

- 500 గజాల స్థలం కేటాయించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరికి
- భవన నిర్మాణానికి రూ 1 కోటి 43 లక్షలు నిధులను మంజూరు చేసిన జీహెచ్ ఎంసీ
- జిల్లా కలెక్టర్ మనుచౌదరికి, జీహెచ్ఎంసీ అధికారులకు కృతజ్ఞతలు

-కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్(యుపీహెచ్ సీ) భవన నిర్మాణానికి 500 గజాల ప్రభుత్వ స్థలాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి కేటాయించారని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె, జీహెచ్ ఎంసీ ఏఈ నవీన్ కుమార్, సూపర్ వైజర్ వెంకటేష్, రమేష్ లతో కలిసి సాయినగర్ లో సీపీ ఆఫీసు పక్కన కేటా యించిన 500 గజాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ...వినాయక్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్(యుపీహెచ్ సీ) సొంత భవనం లేక పోవడంతో ఇప్పటి వరకూ మౌలాలి డివిజన్ లోని ఓల్డ్ సఫిల్ గూడ లో ఓ అద్దె భవనంలో ఇది కొనసాగుతోందన్నా రు. ఈ సమస్యను గుర్తించిన తాను యుపీ హెచ్ సీకి స్వంత భవనం ఉండాలని పలు మార్లు జీహెచ్ ఎంసీ, రెవెన్యూ అధికారుల ను కలిసి వినతిపత్రం అందజేయటం జరిగిం దన్నారు. తన విన్నపం మేరకు యుపీహెచ్ సీ భవన నిర్మాణానికి జీహెచ్ ఎంసీ రూ 1 కోటి 43 లక్షలు నిధులను మంజూరు చేసిందని తెలిపారు. ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ స్థలం కేటాయించడంతో త్వరలోనే డిజైన్ ఫైనలేజ్ చేసి,టెండర్ పిలిచి తరువాత ఈ బిల్డింగ్ నిర్మాణం చేపడతామని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరికి, మల్కాజిగిరి మండలాధికారులకు, నిధులు మంజూరు చేసిన జీహెచ్ఎంసీ అధికారులకు , కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఓంప్రకాష్, సాయి సురే ష్, సుమలత, మల్లేష్ యాదవ్, సోమనాథ్ చారి, పంజా సురేష్ తదితరులు పాల్గొన్నారు

# చెత్త నుంచి కూడా ఉపయోగాలు, లాభాలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం ఐతే అవి విజయవంతం అవుతాయి అని, సస్టైనబిలిటీ ఆన్ వీల్స్ అనేది ప్రపంచ ప్రేక్షకుల కోసం తెలంగాణలో నిర్మించబడిన వినూత్న ప్రాజెక్ట్ అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు, టీ%-%వర్క్స్ లో నిర్వహించిన సస్టైనబిలిటీ ఆన్ వీల్స్ వాహనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ (రవాణా, బీసీ సంక్షేమ శాఖ), ఎస్‌బీఎంజీ సురేష్ బాబు (టీ-హబ్ వైస్ ప్రెసిడెంట్), శ్రీనివాస్ తాలూకా (డీఆర్‌డీవో సిద్దిపేట) జయదేవ్ (ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్), శ్రీనివాస్ రెడ్డి (పంచాయతీ రాజ్), అక్షయ్ దేశ్పాండే (సిఈఓ స్విచ్చెకో) కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో అషుతోష్ పట్వార్ధన్, దిలీప్ రాథోడ్, శ్రీనివాస్ మూర్తి, నాగరాజ్ యాదవ్, విష్ణు, శ్రీమంత్ కులకర్ణి, పి వి ఆకాన్ష్, ప్రియ స్విచ్చెకో సభ్యులు కూడా పాల్గొన్నారు. అనంతరం ఆయన పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, వినూత్న ఆలోచనలు ఆవిష్కరణలు చేసే వారికి తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, సామాజిక సేవా పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నిషేధం లో భాగంగా చేసే ప్రతి ప్రయత్నానికి అండగా ఉంటామని కూడా మంత్రి హామీ ఇచ్చారు. పనికి రాని చెత్త, పెంట దిబ్బపై పారేసే నిరుపయోగకరమైన అనేక వస్తువులు, వ్యర్థాలను నుంచి కూడా లాభాలను పొందవచ్చు. అలాంటి వ్యర్థాలను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చి వేసే ఒక వినూత్న యంత్రాన్ని స్విచెకో సంస్థ రూపొందించింది. ఇది స్థిరంగా ఒకే చోట ఉండే యంత్రం కాదు. ఎక్కడి కంటే అక్కడికి సులభంగా తీసుకు వెళ్లగల అత్యాధుని వాహనం. ఎక్కడ చెత్త ఉంటే అక్కడికి చేరుకొని అక్కడి వ్యర్థాలను స్వల్ప సమయంలోనే రీసైకిల్ చేసి వేయడం ఈ మొబైల్ యంత్రం ప్రత్యేకత. ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశుధ్య వ్యర్థాలను సులభంగా రీసైకిల్ చేస్తుంది. రీ సైకిల్ చేసిన పదార్థం నుంచి నిత్యం జీవితానికి ఉపకారించే అనేక వస్తువులను ఉత్పత్తి చేయడం ఈ యంత్రం ప్రత్యేకత. చెత్త, ఇతర వ్యర్థాలను ఇళ్లు కార్యాలయాల నుంచి మున్సిపల్ వాహనాలు తీసుకు వెళ్లడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. వాటిని ఊరి చివర డంపింగ్ యార్డుల్లో పడేయడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. ఈ డంపింగ్ యార్డుల నుంచి వెలువడే కాలుష్యం ఆయా ప్రాంతాలను విష పూరితం చేయడం అక్కడి ప్రజలను రోగాల బారిన పడేయడం అన్ని పట్టణాల్లో చూస్తూనే ఉన్నాం. వీటికి ఈ స్విచెకో యంత్రం ఒక చక్కని పరిష్కారం చూపనుంది. వ్యర్థాలకు సమగ్ర విధానం "చక్రాలపై స్థిరత్వం" అనేది స్వయం సమృద్ధిగల పర్యావరణ వ్యవస్థ, ఇది ప్లాస్టిక్, కార్డ్‌బోర్డ్, ఇ-వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, స్టైరోఫోమ్, వస్త్రాలు మరియు ఆహార వ్యర్థాలతో సహా వివిధ రకాల వ్యర్థాలను నిర్వహించడానికి మరియు ప్రాసెస్ చేయడానికి అమర్చబడి ఉంటుంది.

# నిరాశ్రయులకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులను కలిసి నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం జరిగేల కృషిచేస్తానని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ లో బాలయ్య నగర్, గాలిపోచమ్మ బస్తీ, అబిద్ బస్తీ, నర్సింహ బస్తీ, శివపురం, మిథులానగర్లో నిన్న హైడ్రా అక్రమకట్టడాలను కూల్చివేసిన అనంతరం నిరాశ్రయులైన ప్రజలు సోమవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్దకు వచ్చి వారి ఆవేదనను వ్యక్తంచేస్తూ, న్యాయం చెయ్యాలని కోరడం జరిగింది. కూన శ్రీశైలం గౌడ్ నిరాశ్రయులైన ప్రజల ఆవేదన చూసి చాలా చింతించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకులు, నాయకులు అమాయకపు ప్రజలను ఆసరాగా తీసుకోని అనేక అక్రమాలకు పలుపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి అంటే ప్రజలందరిదీ అనే ఆలోచనను మర్చిపోయి భూ కబ్జాదారులతో భుజాలు కలిపి పేద ప్రజలకు అన్యాయం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలతో



పాటు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి నీటి వర్క్స్ జెనరల్ మేనేజర్‌ని కలిసిన జూబ్లీహిల్స్ బీజేపీ నాయకులు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ సెంట్రల్ మంత్రిగా ఉన్న జి కిషన్ రెడ్డి, లంకల దీపక్ రెడ్డి సూచనల మేరకు, నీటి వర్క్స్ జెనరల్ మేనేజర్ ప్రభాకర్ రావుకు సమస్యలను వివరించే ఒక మేమోరాండం ఇచ్చారు. ఎల్.ఎన్ నగర్, బోరింగ్ గల్లీలో డ్రైనేజ్ లేన్ కొరకు రూ.10 లక్షలు ఆమోదించబడ్డాయి. పైప్‌ల లోపల సమస్యలను గుర్తించడానికి స్పై కెమెరా, రోబోటిక్ సిస్టమ్‌ను ఉపయోగించేందుకు నిర్ణయించారు. అదనంగా, రహమత్ నగర్‌లో కొత్త నీటి, డ్రైనేజ్ లేన్ కొరకు నీటి వర్క్స్ విభాగం రూ.2.2 కోట్ల నిధులు ఆమోదించింది. ఎర్రగడ్డా డివిజన్‌లోని 5 ప్రాంతాలలోని నీటి లేన్ విరిగిన సమస్యలను తక్షణమే పరిష్కరించే పనులు ప్రారంభించబడతాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి , సిటీ జనరల్ సెక్రటరీ ప్రేంకుమార్, అట్లూరి రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, గణేష్, సునీత షర్మిల, కాట్రాజ్ రాజా, ఆనంతలక్ష్మి, కవిత, సూర్యకుమారి, పవన్, బీజేపీ, బిజెవైఎమ్ అధ్యక్షులు. ఇతర అధికారులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM III ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL-MALKAJIGIRI DISTRICT. AT: MALKAJIGIRI**

O.S No. 648 OF 2025

BETWEEN:-

Smt.Namala Anasuya & another ...Plaintiffs

AND

1. The Tahsildar, Malkajigiri Mandal, Medchal-Malkajigiri Dist., ...Defendants

To.

1, The Tahsildar, Malkajigiri Mandal, Medchal-Malkajigiri Distrct.

2, All Concerned.

The above named Plaintiffs have filed the above suit for DECLARATION OF LEGAL HEIRS and the said matter is posted on 06-10-2025 for your appearance & counter. You are therefore hereby directed to appear on the above said date at 10-30 am either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

# BY ORDER OF COPURT #

M/s **S. Venkat Reddy, Ch. Raj Kumar, S. Vivek Vardhan Reddy,** Advocates,
Flat No.G-1, Saptagiri Nilayam
Dwaraka Nagar, R.K.Puram,
Saroornagar, Hyderabad-500035
Mobile: 9848024023

హస్తినాపురం డివిజన్ పరిధిలోని శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప దేవాలయ%శీ%లో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు మంగళవారం శ్రీ గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ప్రత్యేక పూజలో ఆలయ ఫౌండర్ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కసి రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ డైరెక్టర్ సద్ది సందీప్ రెడ్డి, విజేశ్వర్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, కొండూరు శ్రీనివాస్, హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్



# స్టాన్‌ఫర్డ్ జాబితాలో అగ్రస్థానంలో హైదరాబాద్‌కు చెందిన డా. సంతోష్ హెనోవర్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు డా. సంతోష్ జి. హెనోవర్ స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీ విడుదల చేసిన ప్రతిష్టాత్మక ప్రపంచ టాప్ 2% పరిశోధకుల జాబితాలో మరోసారి అగ్రస్థానం సాధించారు. ఐదోసారి వరుసగా వార్షిక ప్రభావం విభాగంలో నంబర్ వన్‌గా నిలిచిన ఆయన, తొలిసారిగా కెరీర్-లాంగ్ ఇంపాక్ట్ ర్యాంకింగ్‌లో కూడా భారతదేశం నుండి అగ్రస్థానం సంపాదించారు.

ఆల్ ఇండియా ఆఫ్థల్మాలజికల్ సొసైటీ గౌరవ కార్యదర్శిగా, సెంటర్ ఫర్ సైట్ ఐ హాస్పిటల్‌లో ఆఫ్థల్మిక్ ప్లాస్టిక్ సర్జరీ, ఆక్యులర్ ఆంకాలజీ విభాగానికి డైరెక్టర్‌గా ఉన్న డా. హె%శీఖుఝుతీ%, కంటి క్యాన్సర్లపై చేసిన పరిశోధనలకు అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. ఆయనకు ఇప్పటివరకు 17,000 పైగా సైటేషన్స్, హెచ్-ఇండెక్స్ 69గా ఉంది.

భారత ప్రభుత్వం ప్రదానం చేసిన శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు, అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆఫ్థల్మాలజీ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు వంటి అనేక గౌరవాలు ఆయన ఖాతాలో ఉన్నాయి. యూకే రాయల్ కాలేజ్ ఆఫ్ ఆఫ్థల్మాలజిస్ట్స్ గౌరవ ఫెలోషిప్ పొందిన భారత ఉపఖండంలో ఏకైక నేత్ర వైద్య నిపుణుడు కూడా ఆయనే.

ఈ ఏడాది స్టాన్‌ఫర్డ్ జాబితాలో కెరీర్-లాంగ్ ఇంపాక్ట్ విభాగంలో 27 మంది, వార్షిక ఇంపాక్ట్ విభాగంలో 61 మంది భారత నేత్ర వైద్యులు చోటు సంపాదించారు. వీరిలో ఎక్కువ మంది %హా౦% ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, ఎయిమ్స్ ,శంకర నేత్రాలయ వంటి ప్రముఖ సంస్థల నుండి ఉన్నారు.



**IN THE COURT OF THE HON'BLE III Addl.JUNIOR CIVIL JUDGE, AT: HYDERABAD.**

**O.S. No. 3859 of 2025**

**Between:**

**Smt. Santosh Agarwal & ORS .... Plaintiffs**

**And**

**The Tahsildar/ Mandal Revenue Officer Nampally And All concerned .... Defendants**

**To,**

**All Concern**

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status of **Late Ramkrishna Agarwal** in O.S.No.3859 of 2025 and the same is posted to15-10-2025 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte

**(BY ORDER OF THE COURT)**

**M/s VISHAL KEDIA**
(Advocates and Associates)
Office at H.No.3-4-174,
Barkatpura
Hyderabad- 27 T.S.
**Cell No: 8886744488, 9391066568**

**IN THE COURT OF THE HON'BLE III Addl. JUNIOR CIVIL JUDGE, AT: HYDERABAD.**

**O.S. No. 4011 of 2025**

**Between:**

**Smt. Chanda Bai Patwari& ORS .... Plaintiffs**

**And**

**The Tahsildar/ Mandal Revenue Officer Nampally And All concerned .... Defendants**

**To,**

**All Concern**

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status of **Late Suresh Kumar Patwari** in O.S.No. 4011 of 2025 and the same is posted to 23-10-2025 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte

**(BY ORDER OF THE COURT)**

**M/s VISHAL KEDIA**
(Advocates and Associates)
Office at H.No.3-4-174,
Barkatpura
Hyderabad- 27 T.S.
**Cell No: 8886744488, 9391066568**

# జీతాలు ఇవ్వకుంటే జీవితాలు ఎలా గడుస్తాయి

**● కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బందికి ఐదు నెలలుగా జీతాల పెండింగ్ ● ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ఆగ్రహం**




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంట్రాక్టు నర్సింగ్ సిబ్బందికి ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే వారి జీవితాలు ఎలా గడుస్తాయని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ సెండ్ వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో టిమ్స్ ద్వారా నియమితులైన కాంట్రాక్టు నర్సింగ్ సిబ్బంది కోఠి లోని డిఎంఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2020 సంవత్సరంలో కరోనా సమయంలో టిమ్స్ ఆస్పత్రి నిర్వహణకు కాంట్రాక్టు పద్ధతిన నర్సింగ్ సిబ్బందిని నియమించుకొని వారిని 2022 సంవత్సరంలో నీలోఫర్ హాస్పిటల్, సరోజినీ హాస్పిటల్, ఈ ఎన్ టి హాస్పిటల్, కోటి మెటర్ హాస్పిటల్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ లకు విధులు నిర్వహించేందుకు పంపించడం జరిగిందని అన్నారు. నాటి నుండి విధులు నిర్వహిస్తున్నటువంటి నర్సింగ్ సిబ్బందికి గత ఏప్రిల్ మాసం నుండి జీతాలు ఇవ్వకపోవడం వలన వారి కుటుంబాలు వేదన పడుతున్నాయని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా వీరి సేవలను డిఎంఇ అధికారులు వినియోగించుకుంటున్నారని మార్చి వరకు టిమ్స్ ద్వారా వీరికి జీతాలు అందినాయని ఏప్రిల్ నుంచి డీఎంఈ పరిధి నుండి జీతాలు అందవలసి ఉండగా అధికారుల నిర్లక్ష్యం వలన డ్యూటీలుచేయించుకుంటూ జీతాలు ఇవ్వటంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని వారు పేర్కొన్నారు. జీతాల కోసం రోజులుగా డిఎంఏ అధికారులను ,ఆస్పత్రి సూపరింటెండెంట్ లను, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఎన్ని పర్యాయాలు అడిగిన సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. తక్షణం జీతాలను చెల్లించని యెడల భవిష్యత్తులో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం డిఎమి కార్యాలయంలో అడిషనల్ డీఎంఈ అనితాగ్రేసి కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎంఎస్ మూర్తి, ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి వెంకటయ్య, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, నర్సింగ్ సిబ్బంది ప్రవీణ కుమారి, సౌందర్య, శాంతి, ఎఫ్సిబా, స్వప్న, సువర్ణ, రేవతి, మేఘమాల, రూతు, సంధ్య, తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించడం జరిగింది.

# మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

## కార్పొరేటర్ మేకల సునితా రాము యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్క మహిళ తన కుటుంబ సభ్యులపై శ్రద్ధ చూపు తూ సరిగ్గా తినకుండా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారని, అలా చేయకుండా మంచి పౌష్టికాహారం తీసుకుంటూ తమ ఆరోగ్యంపై కూడా వారు శ్రద్ధ తీసుకోవాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీ త రాముయాదవ్ సూచించారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'స్వస్థ నారీ.. సశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మంగళ వారం ఏకలవ్య నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం లో మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. ఈ వైద్య శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్ సునీత రాముయాదవ్ మాట్లా డుతూ...ఏమైనా నలతగా ఉంటే ప్రతి మహి ళ ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకుని, డాక్టర్ల సలహా మేరకు తగిన చికిత్స తీసుకో వడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటా రని తెలిపారు. ఈ సందర్భంగా శిబిరానికి హాజరైన మహిళల ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి డాక్టర్ రాధను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధ మాట్లాడుతూ..రెండు రోజులుగా తాము నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో మహిళ లకు విటమిన్ బి12, విటమిన్ డి పరీక్షలతో పాటు మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, క్యాన్సర్ సంబంధిత పరీక్షలతో పాటు చెవి, ముక్కు, చర్మ, దంత, గొంతు, మానసిక రుగ్మ తలు, ఓరల్ సర్వే, మూత్ర సంబంధిత ఇన్ఫె క్షన్లు ఫెల్విక్, ఇన్ఫ్లమేటరీ, నెలసరి పరీక్షలు, సంతాన సమస్యలపై ప్రత్యేక పరీక్షలు నిర్వ హించామని వెల్లడించారు. బుధవారం కూడా ఈ వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. గైనిక్ పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహిస్తామని డాక్టర్ రాధా తెలిపారు. అవ సరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, నర్సులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కింగ్ కోఠిలో ఘనంగా 10 వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం

**● ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన ● 252 మంది రోగులకు ఉచిత మందుల పంపిణీ**





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆయుష్ శాఖ హైదరాబాద్, ఆధ్వర్యంలో 10 వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం ను కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత ఆయుర్వేద శిబిరానికి విశేష స్పందన లభించింది. సీనియర్ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓ ప్రకాష్ జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ బాబు, ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన, ఆయుర్వేద డిస్టిక్ ఇంచార్జ్ డాక్టర్ ఎంఏ అజీజ్, బొగ్గులకుంట యూ పి హెచ్ సి డాక్టర్ లక్ష్మీప్రసన్న తదితరులు కలిసి ధన్వంతరి పూజను నిర్వహించి అందరికీ పండ్లు ఫలహారాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదని అన్నారు. అనంతరం వైద్య శిబిరాన్ని సీనియర్ వైద్యులు డాక్టర్ శ్రీనివాసరావు ఇతర వైద్యులతో కలిసి నడిపించారు. దాదాపు 252 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ బి రాందాస్ , డాక్టర్ రమా శ్రీదేవి, డిపిఎం వి శ్రవణ్, ఫార్మసిస్ట్ సంధ్య, ఎంఎన్ఓ వీరేందర్, అశోక్, నర్సింగ్ సూపరిండేంట్, యోగా శిక్షకులు చంద్రకళ , నరేష్, సహాయకులు డాక్టర్ నికిత, అప్సాన, డాక్టర్ అయేషా, ఆశా వర్కర్లు, వివిధ కంపెనీల మెడిసిన్ డిస్ట్రిబ్యూటర్స్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జీటీఎస్‌లో ఘనంగా అమ్మవారికి పూజలు

## ప్రత్యేక పూజలు చేసిన ఈవో గుమ్మడిదల సుధాకర్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జీటీఎస్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ భవానీ శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో రెండవరోజు మంగళవారం అమ్మవారిని శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులు కొలిచారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో గుమ్మడిదల



సుధాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు కాలనీ వాసులేగాక పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# వెంగళరావునగర్‌లో అమ్మవారికి ప్రత్యేక పూజలు





శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో పూజలందుకున్న అమ్మవారు

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానంలో ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గా భవానీ అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఈవో గుమ్మడిదల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో రెండవరోజు మంగళవారం అమ్మవారిని శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులు కొలిచారు. ఈ సందర్భంగా జరిగిన అమ్మవారి లడ్డూ ప్రసాదం వేలంపాటలో భక్తులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు. చివరకు మంగళవారం రోజు లడ్డూను రాంబాబు, బసవ రాజేశ్వరి దంపతులు దక్కించుకున్నారు.

# టెన్ టైమ్స్ లఘు చిత్రానికి నాలుగు అవార్డులు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 23 : తెలుగు షార్ట్ ఫిలిం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2025 జాతీయస్థాయి తెలుగు షార్ట్ ఫిలిం పోటీలలో హైదరాబాద్ కు చెందిన రామడుగు వసంత్ దర్శకత్వం వహించిన టెన్ టైమ్స్ లఘు చిత్రానికి నాలుగు అవార్డులు లభించాయి. ఉత్తమ ఎడిటర్ గా ఆకాశవాణి ప్రభు , ఉత్తమ సంగీత దర్శకులుగా అంజి పమిడి, ఉత్తమ నటిగా కుమారి గుంటి రవళి, టాప్ 15 చిత్రాల కేటగిరీలో ఒకటి చొప్పున ఈ అవార్డులు లభించాయని వివరించారు. ప్రముఖ సినిమా దర్శకుడు వి.ఎన్. ఆదిత్య న్యాయ నిర్ణేతగా వ్యవహరించగా ప్రముఖ సినీ దర్శకుడు వీరశంకర్, శ్రీరామ్ భీమన విజేతలకు బహుమతులను అందజేశారు. యూనిట్ తరపున రామడుగు వసంత్ గుంటి వెంకట్, నల్లబిల్లి ఉదయ్ హాజరై అవార్డులను అందుకున్నట్లు తెలిపారు. అలనాడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో మాటలు లేకుండా నిర్మించిన పుష్పక విమానం సినిమాను టెన్ టైమ్స్ లఘుచిత్రం తలపింప జేసిందని వివిఎన్ ఆదిత్య కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు షార్ట్ ఫిలిం అసోసియేషన్ సభ్యులు బి కె ఎస్ఎస్ ప్రసాద్, డి వి రాజు, అశోక్ పాల్గొన్నారు. ప్రముఖ నటుడు బాలాజీ, వందే భారత్ చిత్ర దర్శకుడు కళారత్న మల్లం రమేష్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ విజేతలకు శు భాకాంక్షలు తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, అధికారుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లోని బండ చెరువు దిగువ ప్రాంతాలు జలమయమై స్థానికులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ జకియా సుల్తానాతో కలిసి వరద ప్రభావిత ప్రాంతా లలో విస్తృతంగా పర్యటించారు. సోమవారం రాత్రి సుమారు 10 గంటలకు వారు, అధికా రులతో కలిసి సత్తిరెడ్డినగర్, సత్యరాఘవేంద్ర నగర్ కాలనీ, దుర్గానగర్ తదితర లోతట్టు ప్రాంతాలలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లా డుతూ...చిన్న పాటి వర్షానికే వరద నీరు తమ ఇళ్ళ ముంగిటకు చేరుతుందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన డివిజన్ కార్పొ రేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... భవి ష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృ తం కాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఈఈ లక్ష్మణ్, డిఈ లౌక్య, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధి నా లక్ష్యం : కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోనీ లక్ష్మీ గణేష్ నగర్ కాలనీ లో రూ 40 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం కాలనీ వాసులు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ... సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చంపాపేట్ డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. చంపాపేట్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి



ఉన్నామని తెలియజేశారు.అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మీ గణేష్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ప్రేమ్ జీ, దేవేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నవత్ రెడ్డి మురళి కృష్ణ, కోటేశ్వర్ రావు, సత్తిరెడ్డి, పందు, కృష్ణ రెడ్డి, నరేందర్ రెడ్డి, అంజి రెడ్డి, మహేందర్ రెడ్డి, బూచి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అండగా నిలుస్తాం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నిరాశ్రయులకు అండగా నిలుస్తమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హైడ్రా బాధితులకు హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ మిథులానగర్ లో రెండు రోజుల క్రితం హైడ్రా అక్రమకట్టడాలను కూల్చివేసిన అనంతరం నిరాశ్రయులైన మిథుల నగర్ ప్రజలు మంగళవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్దకు వచ్చి వారి ఆవేదనను వ్యక్తం చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం జరిగేల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుల దృష్టికి తీసుకెళ్ళి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐఐఎంహెచ్ హైదరాబాద్‌లో ఆయుర్వేద దినోత్సవం

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: జాతీయ భారతీయ వైద్య సంపద సంస్థ, హైదరాబాద్‌లో 10వ ఆయుర్వేద దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించారు. ప్రజలకు ఆయుర్వేదం, ముఖ్యంగా ఆహారం, ఔషధ మొక్కల గురించి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ వేడుకలు ఉదయం 8 గంటలకు 'వాక్ ఫర్ ఆయుర్వేద'తో మొదలయ్యాయి. ఇందులో సంస్థ అధికారులు, ఉద్యోగులు, రెవెన్యూ బోర్డు కాలనీ గడ్డిఅన్నారం కౌన్సిలర్‌తో పాటు కాలనీ వాసులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కేంద్ర ఆయుర్వేద విజ్ఞాన అనుసంధాన పరిషద్, న్యూఢిల్లీకి చెందిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్. శ్రీకాంత్, విజయవాడ-ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన ఉత్తమ వైద్య పమ్మి సత్యనారాయణ శాస్త్రి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.పి. ప్రసాద్ ఈ ర్యాలీని ప్రారంభించారు. దాదాపు 100 మందికి పైగా పాల్గొన్నవారు వివిధ నినాదాలతో చుట్టుపక్కల కాలనీల్లో తిరుగుతూ ఆయుర్వేదాన్ని అధరించాలని ప్రజలను ప్రోత్సహించారు. ర్యాలీ ముగింపులో మంధర పువ్వుల టీ ఆయుర్వేద పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా మాన్యుస్క్రిప్ట్ దాతలకు సత్కారం, సంస్థ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీసీఆర్ఏఎస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్. శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. సంస్థకు మాన్యుస్క్రిప్ట్‌లు, అరుదైన పుస్తకాలు, మ్యాగజైన్‌లు, మ్యూజియం వస్తువులను విరాళంగా ఇచ్చిన ప్రముఖులను సత్కరించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ధన్వంతరి ప్రార్థన కార్యక్రమం మొదలైంది, ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఇచ్చిన జాతీయ సందేశాన్ని చదివి వినిపించారు.ఈ సందర్భంగా, డాక్టర్ డి.వి. శ్రీరామమూర్తి ప్రతినిధి వెంకట్ సూర్య సుజన్, వెంపటి రాధాకృష్ణ మూర్తి డాక్టర్ వసంత కుమార్ ప్రతినిధి,సులోచనా ఠాకూర్ సోదరి పద్మలను జ్ఞాపికలు, సర్టిఫికెట్లతో



సత్కరించారు. దీనితోపాటు, సంస్థ మాజీ డైరెక్టర్ డాక్టర్ బి. రామారావు, డాక్టర్ పి. వి.వి. ప్రసాద్, డాక్టర్ డి. సుధాకర్,గాయత్రి ప్రముఖులకు సన్మానం జరిగింది. ఆయుర్వేదంపై అవగాహన కార్యక్రమాలని నిమిత్తం, పలువురు నిపుణులు వివిధ అంశాలపై ఉపన్యాసాలు ఇచ్చారు. డాక్టర్ ఎన్. శ్రీకాంత్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, 'ప్రపంచ ఆరోగ్యానికి ఆయుర్వేదం పాత్ర' గురించి, ఉత్తమ వైద్య పమ్మి సత్యనారాయణ శాస్త్రి "పుష్పాల ఔషధ వినియోగం" పై ఉపన్యసించారు. డాక్టర్ జి.పి. ప్రసాద్, డాక్టర్ సుబోస్, డాక్టర్ వి. శ్రీదేవి, డాక్టర్ సంతోష్ మానే వంటి అధికారులు 'వృద్ధాప్యానికి ఆయుర్వేదం','సమ్యక్ పోషణ', 'ఆయుర్వేదం మహిళల ఆరోగ్యం', 'ఆయుర్వేద ప్రాథమిక సూత్రాలు వైద్య ప్రయోజనాలు' వంటి విషయాలపై చర్చలు జరిపి ప్రేక్షకులతో సంభాషించారు.ఈ కార్యక్రమంలో ఆన్లైన్ మాధ్యమం ద్వారా పలువురు ప్రవాస భారతీయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆయుర్వేదం గురించి సరైన సమాచారాన్ని అందించడానికి ఎంతో సహాయపడింది. చివరగా, సంస్థ లైబ్రరీ, గ్రంథాలయం ఔషధ ఉద్యానాన్ని సందర్శించారు. హాజరైనవారికి ఔషధ మొక్కలు, సమాచార సామగ్రి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమం ముగింపులో, కె. శ్రీనివాస రావు అధికారులు,ఉద్యోగులు హాజరైన అతిథులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మావారి పూజలో కంజర్ల విజయలక్ష్మీ యాదవ్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. దుర్గామాతకు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకొను నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో కొలువు దీరిన అమ్మవారి మండపాలను కాంగ్రేస్ పార్టీ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి యాదవ్ సోమవారం సాయంత్రం సందర్శించి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు నిర్వహక కమిటీ సభ్యులు విజయలక్ష్మిని శాలువాతో ఘనంగా సత్కరించి కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి మీరు చేస్తున్న కృషిలో మేముసైతం భాగస్వాములమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహాక కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రేస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## గీతం పరిశోధక విద్యార్థిని డి.రమాదేవికి డాక్టరేట్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని ఈఈసీఈ విభాగం పరిశోధక విద్యార్థిని డి.రమాదేవి డాక్టరేట్ కు అర్హత సాధించారు. ' మినో - ఓఎఫ్డిఎమ్ ఫ్రేమ్ వర్క్ కోసం పిఏపిఆర్ తగ్గింపు, నిర్మాణాత్మక నమూనా కోసం ఆప్టిమైజ్డ్ టెక్నిక్ ల అమలు'పై అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఈఈసీఈ ప్రొఫెసర్ పి.త్రినాథరావు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రమాదేవి ఆర్తోగోనల్ ఫ్రీక్వెన్సీ డివిజన్ మల్టీప్లెక్సింగ్ , యూనివర్సల్ ఫిల్టర్డ్ మల్టీక్యారియర్ సిస్టమ్ లపై దృష్టి సారించినట్టు తెలిపారు. హై పీక్-టు-యావరేజ్ పవర్ రేషియో యొక్క దీర్ఘకాలిక సవాలును పరిష్కరించడానికి, ఆమె ఒక వినూత్న డీకంపోజ్డ్ సెలెక్టివ్ మ్యాపింగ్ (డీకాంప్) టెక్నిక్ ను ప్రతిపాదించిందన్నారు. పాప్ సమర్థవంతంగా తగ్గిస్తుంది, అదే సమయంలో స్పెక్ట్రల్ సామర్థ్యాన్ని కొనసాగిస్తూ, మ్యాట్ లాబ్ అనుకరణల ద్వారా ధృవీకరించిన సిస్టమ్ పనితీరును మెరుగుపరుస్తుందని వివరించారు. డాక్టర్ రమాదేవి అధ్యయనం 5జీ, అంతకు మించి కమ్యూనికేషన్ నెట్ వర్క్ లకు కీలకమైన అవసరాలైన మెరుగైన బిట్ ఎర్రర్ రేట్, తగ్గిన అవుట్-ఆఫ్-బ్యాండ్ రేడియేషన్ ను ప్రదర్శించే ఎన్ హాన్స్ మెంట్ అసిమెట్రిక్ అరిథ్మెటిక్ కోడింగ్ , లాగ్ కంపాండింగ్ వంటి అధునాతన పద్ధతులను మరింత అన్వేషించినట్టు పేర్కొన్నారు.డాక్టర్ రమాదేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మల్కాజిగిరి డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ శ్రవణ్ వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, కొత్త పనులు మంజూరు చేయా లని డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. మంగళవారం ఆయన, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ కార్యాలయంలో కలి శారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి జెడ్సీ తో చర్చించారు. సర్దార్ పటేల్ నగర్ స్మశాన వాటిక అభివృద్ధి, గ్యాస్ క్రిమెషన్, సఫిల్ గూడ చెరువులో గుర్రపు డెక్క తీసివేత, టాయిలెట్స్ నిర్మాణం, పలు ప్రదేశాలలో సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను జెడ్సీ దృష్టికి తీసుకుని వచ్చారు. సర్దార్ పటేల్ నగర్ లో వర్షపు నీటిని అరికట్టే గ్రేటింగ్ మంజూరు చేయాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరారు.

# అక్రమ నిర్మాణలపై చర్యలు లేవంటే... ముడుపులు అందినట్టే..!

## ఒకవైపు నిర్లక్ష్యం... మరోవైపు లంచాలు!



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: "కంచె చేను మేస్తే కాచేది ఎవరు" అనే నానుడి హయత్‌నగర్ సర్కిల్ 3 కార్యాలయానికి పర్ఫెక్ట్ గా సరిపోతుందని పలువురు పేర్కొంటున్నారు. సర్కిల్ 3 కార్యాలయానికి తలగా ఉన్న డిప్యూటీ కమిషనర్, పట్టణ ప్రణాళిక విభాగపు ఏసిపి పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. సర్కిల్ 3 పరిధిలో జరుగుతున్న ఆక్రమ నిర్మాణాలకు కర్త కర్మ క్రియ గా మొత్తం ఏసిపి విజయలక్ష్మి వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్కిల్ 3 పరిధిలోని ప్రతి కాలనీలో పదుల సంఖ్య లో నిర్మా ణాలు వెలుస్తున్నప్పటికీ వాటికి నామమాత్రపు అనుమతులు ఇచ్చి,ఆపై అక్రమ నిర్మాణాలకు ప్రోత్స హిస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఎన్నడూ లేని విధంగా ఆక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడంలో వీరు ముందుంటున్నారని విమర్శ వినిపిస్తోంది. ముడుపులు ముట్టబట్టే.. చర్యలు లేవు.? నాగోల్ డివిజన్ పరిధిలో ఓ నిర్మాణ దారుడు ఎలాంటి అనుమతులు లేకుండానే ఒక భారీ సెల్లార్ నిర్మించి ఆపై అదనంగా అంతస్తులు నిర్మిస్తుండడమే కాకుండా పూర్తిగా భవనాన్ని కమర్షియల్ గా మార్చే అవకాశం ఉంది. దీనికి దగ్గరలోనే మరో నిర్మాణదారుడు అనుమతులు రెండు నిర్మాణం ఒకటి . చేపడుతున్నడు గత కొద్ది రోజుల క్రితమే వార్తా ప్రచురించడం జరిగింది ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ అధికారి ఏసిపి విజయలక్ష్మి మాత్రం చూస్తూ ఊరుకున్నారే తప్ప, అక్రమ నిర్మాణల పై చర్యలు తీసుకునేందుకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేక పోయారు. వాస్తవానికి ఆక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవలసిన అధికారులు తమకేది పట్టనట్టుట్లు వ్యవహరించడం వలన అధికారులపై ఆరోపణలు వస్తు న్నట్లు అనుమానాలు కూడా వ్యక్తం అవుతు న్నాయి. గతంలో అక్రమ నిర్మాణాలు గుర్తించి అధికారులు సీజ్ చేసిన సంఘటనలు అక్కడక్కడ కనిపించేవవి. వాస్తవానికి అప్పుడు కూడా ఎవరైతే టౌన్ ప్లానింగ్, డిప్యూటీ కమిషనర్ కు సహకరించ చకుండా నిర్మాణాలు కొనసాగించుకుంటున్నారో అలాంటి వారిపై అధికారులు చర్యల పేరుతో వారి నివాసాలను సీజ్ చేసేవారు. కాకపోతే అధికారులు అక్రమ నిర్మా ణాల దగ్గర.. ఎలాంటి టార్గెట్స్ లేకుండానే దొరికినంత తీసుకొని సైడ్



అయిపోతున్నట్లు సమాచారం ఉంది. ఈ నేపథ్యంలోనే సదరు నిర్మాణదారుల దగ్గర పెద్ద ఎత్తున అధికారులు అడ్డగోలుగా దోచుకుం టున్నారనే విమర్శ చక్కర్లు కొడుతున్నాయి. సదరు నిర్మాణదారులు అధికారులను మేనేజ్ చేసినట్లు గతంలో వారే ప్రచారం చేసుకున్నారు. " తాము అర్రెడీ అధికారు లతో మాట్లాడుకున్నామని" ఇకపై మాకు ఎలాంటి భయంలేదన్నట్లు సమీప స్నేహితుల వద్ద వారు మాట్లాడినట్లు తెలుస్తోంది.ఈ రకంగా చూస్తే సర్కిల్ 3 లో సదరు డిప్యూటీ కమిషనర్ కు, టౌన్ ప్లానింగ్ ఏసిపికి ముడుపులు గట్టిగానే అందయనే ప్రచారం జరుగుతుంది. ఈ కారణం చేతనే అధికారులు ఆక్రమ నిర్మాణం పై తొంగి చూడాలంటే.. భయమేస్తుందేమో....

# మల్కాజిగిరి డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- -గ్రేటర్ కమిషనర్ ఆర్‌సి కన్నన్‌కు కార్పొరేటర్ శ్రవణ్ వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ లో వివిధ పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ శ్రవణ్ మంగళవారం జిహెచ్ఎం సి కమిషనర్ ఆర్ సి కన్నన్ ను కలిసి వినతి పత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ.. మల్కాజిగిరి డివిజన్ లో పాడై పోయిన రోడ్లకు మరమ్మతుకు నిధులు ఇవ్వాలన్నారు. సఫిల్ గూడా చెరువులో మురికినీటి డైవర్షన్ కోసం, అదే విధంగా సర్దార్ పటేల్ నగర్ లో గ్యాస్ క్రిమే షన్ ను ఎలక్ట్రిక్ గా మార్చాలని, అదే విధంగా సర్దార్ పటేల్ నగర్ స్మశాన వాటికను సమగ్ర అభివృ ద్ధి చేయాలని ఆయన కోరారు.

## శోభాయమానంగా శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు



నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంటలోని శంకరమఠంలో శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు శోభాయమానంగా జరుగుతున్నాయి. మంగళవారం శంకరమఠంలో కొలువైన శ్రీ శారదాంబను మహేశ్వరీ రూపంలో అలంకరించి పలు విశేష పూజలు నిర్వహించారు.సాయంత్రం కర్ణాటక గాత్ర కచేరీ కమనీయంగా కొనసాగింది.అంతకు ముందు బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం దేవి భాగవతం పై భక్తజనరంజకంగా ప్రవచించారు.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పలువురు సంగీత,సాహిత్య ప్రియులు పాల్గొన్నారు.

# స్థానికులకే సై అంటున్న ఓటర్లు-జూబ్లీహిల్స్‌లో రాజకీయ గందరగోళం

జూబ్లీహిల్స్ నియోజకవర్గం మళ్లీ ఒకసారి రాజకీయ చర్చలకు కేంద్ర బిందువైంది. స్థానిక సమస్యలపై చురుకైన చర్చలు సాగుతున్నప్పటికీ, అభ్యర్థుల ఎంపికపై స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది.

**స్థానికేతరులపై అనుమానాలు:**"మన సమస్యలు మాకే తెలుసు, మన సమస్యలు తెలిసిన వాళ్లే మనకు చేరువ" అని ఓటర్లు అంటున్నారు. స్థానికేతరులు గెలిస్తే, ఏ సమస్య వచ్చినా ఎక్కడికి వెళ్లి కలవాలి? అనే ఆందోళన బహిరంగంగానే వినిపిస్తోంది. **దిశా నిర్దేశం లేని జూబ్లీహిల్స్:** రహదారులు, డ్రైనేజీ, ట్రాఫిక్, నీటి సమస్యలు లాంటి స్థానిక అంశాలు ఇప్పటికీ పరిష్కారం కాని దశలోనే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో స్థానికేతర అభ్యర్థులు నిజంగా పట్టించుకుంటారా? అనే ప్రశ్న ఓటర్లలో గట్టిగా వినిపిస్తోంది.

**ఆశావహుల ఆరాటం:** కొంతమంది నాయకులు టికెట్ కోసం ఆశపడుతుండగా, మరికొందరు టికెట్ దొరకకపోతే నామినేటెడ్ పదవులకోసం ప్రయత్నిస్తున్నారు. ప్రజలు వీరి ఆరాటాన్ని గమనిస్తూ, "పదవుల కోసమేనా రాజకీయాలు?" అని ప్రశ్నిస్తున్నారు.

**ప్రజల విశ్వాసం - మచ్చిక పాలిటిక్స్:** నాయకులను మచ్చిక చేసుకోవడం వేరు, ప్రజల నమ్మకం సంపాదించడం వేరు. అభ్యర్థులు టికెట్ కోసం పార్టీలను మెప్పించగలిగినా, ప్రజల మనసులు గెలుచుకోగలరా అన్నది పెద్ద సవాల్‌గా మారింది.

**అంతుచిక్కని జూబ్లీహిల్స్ రాజకీయం:** ప్రధాన పార్టీలలో అభ్యర్థుల ఎంపికపై ఇంకా స్పష్టత లేదు. ఒక్కో రోజూ కొత్త పేర్లు వినిపిస్తున్నాయి. దాంతో ప్రజల్లో ఆసక్తి పెరుగుతున్నా, స్పష్టత లేక గందరగోళం పెరుగుతోంది.

**సర్వత్రా చర్చలు:** టీ స్టాళ్లు, మార్కెట్లు, సోషల్ మీడియాలో జూబ్లీహిల్స్ రాజకీయాలే ప్రధాన చర్చా విషయంగా మారాయి. అభ్యర్థుల ఎంపికపై ప్రధాన పార్టీల్లో ఇంకా స్పష్టత రాకపోవడంతో ప్రజలు "ఎవరు చివరి నిమిషంలో రంగంలోకి దిగుతారు?" అనే ఊహాగానాల్లో ముని గిపోయారు.

## ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్,టీఎన్‌జీవోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ పాల్గొని,రోగుల సహాయకులకు ,బంధువులకు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తన తల్లిదండ్రులైన అసదుద్దీన్,అన్వరున్నీసా స్మారకార్థం ప్రతి వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడంవల్ల తనకు ఎంతో ఆనందం,సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ ప్రతినిధులు కురాడి శ్రీనివాస్,కె.ఆర్.రాజ్‌కుమార్,శ్రీధర్, ఖాదర్, చంద్రశేఖర్, శివ, రాజ్‌కుమార్, రాజు, మహ్మద్ ముస్తఫా,సోఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

# హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హిందీ ప్రచార సభ హైదరాబాద్, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 5 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్న ఫ్యాషన్ డిజైన్ , బ్యూటీషియన్, మగ్గం వర్క్ తదితర సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సుల ఉచిత అవగాహన శిబిరానికి సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ కావ్డే, జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి మాట్లాడుతూ.. ఫ్యాషన్ డిజైన్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ తదితర సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సుల శిక్షణపై ఆసక్తి గల అభ్యర్థులు అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవగాహన సదస్సులో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్




కోర్సుల వివరాలు, శిక్షణ వివరాలను ప్రముఖ ట్రైనర్లచే అవగాహన కల్పిస్తామని తెలిపారు. మిగతా వివరాలకు 9381755509, 9676705763 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ పరీక్షా సంచాలకులు ప్రొఫెసర్ సురేష్ పురీ, విశేష అధికారి శృతికాంత్ భారతి, తెలంగాణ హిందీ ప్రచార సభ సెక్రటరీ ఏ.కే. రాజు, నామ్ దేవ్ వాగ్మాడే, శివలింగం, మాయపొండే, వినోద్ కుమార్ రెడ్డి, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనర్స్ ప్రేమ, హారిక సామాజిక కార్యకర్త మృదుల జైస్వాల్, డాఎం పూజా జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆప్ పార్టీ జిల్లా అధ్యక్షులు నియామకం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆప్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమించారు. మంగళవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నయీమ్ పాషా, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కొత్తగా తెలంగాణ రాష్ట్రానికి ఆప్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన ప్రియాంక కక్కర్ ఆదేశాల మేరకు నూతన అధ్యక్షులను నియమిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

# ప్రజలందరినీ అమ్మవారు అనుగ్రహించాలి

## -జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రజలందరినీ అమ్మవారు అనుగ్రహించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆకాంక్షించారు.అమీర్ పేట డివిజన్ బాపు నగర్ లో సేవా భాయా సేవా సంఘ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని ఆయన సందర్శించారు.అమ్మవారిని దర్శించుకొని సతీసమేతంగా ప్రత్యేక పూజలను జరిపారు.అనంతరం స్థానిక గిరిజనులతో మాట ముచ్చట నిర్వహించారు.వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాపూనగర్లోని గిరిజన ఉద్యోగులను కూడా పలకరించారు.వారు పని చేస్తున్న శాఖల్లో గిరిజన ఉద్యోగుల స్థితి గతుల గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఐకమత్యంగా ఉండాలన్నారు.ఆచార వ్యవహారాల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.గిరిజనుల సంక్షేమానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చరణ్ సింగ్,హరి సింగ్,కునాల్ రాథోడ్,రాజ్ కుమార్ తదితరులున్నారు.

# ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు సోమవారం సాయంత్రం మల్కాజిగిరిలో ఘనంగా ప్రారంభమైనాయి.అమ్మవారి ఆలయాల లో, దేవీ మండపాలలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ మల్కాజిగిరిలో శ్రీ గురు బాల భక్త అసోసియేషన్ ఆర్గనైజర్ శోభన్ బాబు ముదిరాజ్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దేవీ మండపా న్ని సంఘ సేవకులు చింతల మల్లేష్ గౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వా హకులు శోభన్ బాబు ముదిరాజ్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా చింతల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ..గత 24 సంవత్సరాలుగా ఓల్డ్ మల్కాజిగిరిలో శ్రీ గురు బాల భక్త అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తుం డటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో ఆయనతో పాటు మనోజ్, మనికేష్, సాయి, శ్రీకాంత్, సుబ్రహ్మణ్యం, అమర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

### ఈనెల 25వ తేదిన మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రాంగణంలో జిల్లాకు చెందిన నిరుద్యోగులకు జాబ్‌మేళా–ఏ. వందన

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు మల్లేపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 25వ తేదిన ఉదయం ప్రత్యేకంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ. వందన ఓ ప్రకటనలో తెలిపారు.పల్స్ వన్ హాస్పిటల్‌లో 200 వరకు ఖాళీలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు, అభ్యర్థుల విద్యార్హతలు కనీసం ఇంటర్,డిగ్రీ ఉత్తీర్ణులైనవారు జామ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు. ఈ జామ్‌మేళా ఈనెల 25వ తేదిన గురువారం ఉదయం 11.00 గంటలకు ప్రారంభం అవుతుందని, ఈ హాస్పిటల్‌లో చేరేందుకు జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి,యువకులు తమ బయోడేటా,విద్యార్హతల సర్టిఫికేట్లతోసహా జాబ్ మేళాలో పాల్గొనాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ 8328428933అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## హరిహరపురం కాలనీ త్రిశక్తి దేవాలయంలో వైభవంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు

### పెద్ద సంఖ్యలో హాజరవుతున్న భక్తులు – అమ్మ వారికి ప్రత్యేక పూజలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి హరిహరపురం కాలనీలోని శ్రీ త్రి శక్తి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం శ్రీ మహా దుర్గాదేవిని శ్రీ గాయత్రిదేవిగా, శ్రీ మహా సరస్వతి దేవిని శ్రీ శారదాదేవిగా పురోహితులు సుధాకర్ శర్మ, సహాయకులు శివకుమార్, సాయి అలంకరించారు. ఉత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ వార్తను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విశేషంగా హాజరవుతున్న భక్తులకు ఆలయ కమిటి సభ్యులు, వాలంటీర్లు తీర్ధ ప్రసాదాలు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలలో భాగంగా మంగళవారం చండీ హోమం నిర్వహించారు. సంకల్ప్ కర్త – ఆలయ కమిటి చైర్మన్ బి. విజయభాస్కర్, మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ ఎన్. నారాయణరెడ్డి, కోశాధికారి కె. రవీంద్రకుమార్, గోవిందనాయక్, ప్రవీణ్‌రాయుడు, ఈశ్వరరావు రాయుడు, సతంత్రరెడ్డి, రవీంద్రారెడ్డి, డాక్టర్ భగవాన్‌రెడ్డి, వెంకటయ్య, రంగనాధం, వికె మూర్తి, వెంకటేశ్వర్‌రావు, కోటేశ్వరరావు, ప్రసాద్, శివకాంత్, సంతోష్‌కుమార్, కెవీటి నరసింహాచార్యులు, హరిహరపురం కాలనీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కెవీఎన్‌రెడ్డి, అధ్యక్షులు శంకర్‌గౌడ్, ఆలయ మహిళా ధర్మకర్తలు, అమ్మ వార్ల సేవకులు వనజాక్షి, శ్యామల, రజిత, సరళ తదితరులు పాల్గొన్నారు.



## వరుణ్ మోటార్స్ గ్రూప్ 75వ వార్షికోత్సవ సమారోహ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దార్థ్ షా- నిశింత్ షాలు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విజయవాడ నగరంలో జరిగిన వరుణ్ మోటార్స్ గ్రూప్ 75వ వార్షికోత్సవం సమారోహ కార్యక్రమంలో నగరానికి చెందిన ఏసెట్ ఏన్.ఎక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరపున సిద్దార్థ్ షా,నిశింత్ షాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా గ్రూప్ చైర్మన్ వి. ప్రభు కిశోర్‌నుకల్సి ప్రత్యేకంగా సన్మానించి, శుభకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామోహన్ నాయుడు,ఏ.పి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి దేవినికల్సి వారు ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.



# కరుణ రెడ్డికి డాక్టరేట్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం, కట్కూర్ గ్రామ వాసి, కూకట్ పల్లి లోని జేఎన్టీయూహెచ్ హైదరాబాద్ కెమిస్ట్రీలో ఫుల్ టైం పరిశోధన చేసి ఇంటర్నేషనల్ జర్నల్స్ పబ్లికేషన్స్ లో ప్రచురణ పొంది పీహెచ్డీ థీసెస్ సమర్పించగా, మూల్యాంకన అంతరం ఇంటర్వ్యూ నిర్వహించి డాక్టరేట్ పొందడానికి అర్హత సాధించారు. "డిజైన్, సింతేసిస్ అండ్ క్యారెక్టరిజషన్ అఫ్ ఇండోల్, థియాజోలోపైరిడిన్ బేస్డ్ కాంపౌండ్స్ అండ్ థెయర్ బయాలజికల్ స్టడీస్" అనే అంశంపై ప్రొఫెసర్ చిట్టిరెడ్డి వెంకటరమణ రెడ్డి పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తయింది. 14వ స్నాతకోత్సవంలో పీహెచ్డీ పట్టా తీసుకోనున్నారు. కరుణ రెడ్డి జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ క్యాంపస్ లో ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చదివి యూనివర్సిటీ టాపర్ గా నిలిచి 7వ స్నానకోత్సవంలో గోల్డ్ మెడల్ తీసుకుంది. యూనివర్సిటీ టాపర్ అయినందున డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ( డి.ఎస్.టి ) భారత ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైర్ ఫెలోషిప్ అవార్డు కోసం సెలెక్ట్ చేశారు. డి ఎస్ టి ఫెలోషిప్ తో 5 సం. రాల పాటు కెమిస్ట్రీ లో పరిశోధన చేశారు. కరుణ రెడ్డి భర్త రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, జేఎన్టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా శాడగొండ కరుణాకర్ రెడ్డి కూడా మాథమాటిక్స్ లో పీహెచ్డీని 2014 సం.లోనే ఇదే జేఎన్టీయూహెచ్ నుండి పట్టా తీసుకున్నారు. భార్య భర్తలు ఇద్దరు ఒకటే జేఎన్టీయూహెచ్ నుండి పట్టాలు తీసుకోవడం విశేషం. కరుణ రెడ్డికి డాక్టరేట్ రావటంపై జేఎన్టీయూహెచ్ ఉన్నతాధికారులు, డిపార్ట్మెంట్ ఆచార్యులు ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, వివిధ విద్యార్థి సంఘాలు, మిత్రబృందం హర్షం వ్యక్తం చేశారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ప్రశాంతత

### అమ్మ ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

### దుర్గాస్థలిలో అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలుచేసిన ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆధ్యాత్మిక చింతనతో ప్రతి ఒక్కరిలో మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని అందుకోసం రోజులో కొంత సమయాన్ని దైవ సన్నిదిలో గడపాల్సిన అవసరం ఉందని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్, తెలంగాణ రాష్ట్ర శివస్వాముల అధ్యక్షులు, శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, తెలంగాణ బిసి యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. వనస్థలిపురంలోని శ్రీ దుర్గాస్థలిలో దుర్గాష్టమి ఆలయ కమిటి అధ్యక్షులు అర్జున్‌గౌడ్, కమిటి సభ్యులు యంజాల బిక్షపతి ఆహ్వానం మేరకు మంగళవారం ఆయన దుర్గాస్థలిలో ఏర్పాటు చేసిన అమ్మ వారి మంటపాన్ని సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటి సభ్యులు నిత్యన్నదానం, ప్రతి రోజు కుంకుమార్చన, హోమం కార్యక్రమాలతో దేశీ నవరాత్రులను ఘనంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు ఉత్సవ క మిటి సభ్యులకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. అమ్మ వారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈసందర్భంగా సతీష్‌కుమార్‌గౌడ్ ఆకాంక్షించారు.

### బాగ్ ఏ హైదర్ కాలనీలో మ్యాన్ హెూల్స్ మూతలు ఏర్పాటు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని బాగ్ ఏ హైదర్ కాలనీలో పలు ప్రాంతాల్లో మ్యాన్ హెూల్స్ ధ్వంసమై నాయి. స్థానికుల వినతి మేరకు ఈ సమస్య ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు ఎండి షకీల్ పరిశీలించారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో మ్యాన్ హెూల్స్ పై డిపి కవర్స్ ఏర్పాటు చేయించారు. తాము అడిగిన వెంటనే ఈ సమస్యను పరిష్కరించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు, సహకరించిన షకీల్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# సీవర్ ట్రంక్ మెయిన్ మరమ్మతులను పరిశీలించిన జలమండలి ఎండీ

## వనస్థలిపురంలో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టిన అధికారులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): వనస్థలిపురం ఓల్డ్ బాంబే-విజయవాడ హైవే వద్ద ధ్వంసం అయినా 900 ఎంఎం డయా ఆర్ సిసీ సీవర్ ట్రంక్ మెయిన్ పైప్ లైన్ అత్యవసర మరమ్మతుల పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో చర్చించారు. జలమండలి చేపట్టే మరమ్మతులు పైపు లైన్ విస్తరణ పనులు పూర్తయిన వెంటనే.. రోడ్డు మరమ్మతు పనులు నిర్వహించాలని ఆదేశించారు.సోమవారం సీవర్ లైన్‌పై సుమారు 20 అడుగుల లోతులో కుంగిపోవడంతో వెంటనే స్పందించిన జలమండలి అధికారులు మరమ్మతు పనులు పనులను ప్రారంభించారు. ఈ భారీ సీవర్ ట్రంక్ మెయిన్ దాదాపు 25 సంవత్సరాల క్రితం జీహెచ్ఎంసీ నిర్మించింది. అనంతరం 2021లో ఈ ప్రాంత సీవరేజ్ నిర్వహణ జలమండలికి అప్పగించారు.ఈ సీవర్ లైన్ దెబ్బతినడంతో, గాంధీనగర్, స్నేహమయినగర్, పివిఆర్ కాలనీ, పద్మావతి కాలనీ, వీరాంజనేయ కాలనీ, సామా నగర్, శారదా నగర్, శాంతినగర్, తెలంగాణ పద్మావతి కాలనీల పరిధిలోని సుమారు 5 కిమీ మేర అప్‌స్ట్రీమ్ సీవర్ లైన్‌లో చొకేజీ ఏర్పడి, స్థానిక చెరువులు పొంగిపోవడం, మురుగునీటి సమస్య తలెత్తింది. ఈ సందర్భంగా ఎండీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అలాగే రహదారిలో పూడుకుపోయిన ట్రంక్ మెయిన్ సంబందించిన మాన్‌హోళ్లను గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్ లో ఇలాంటి సమస్యలు తలైతే అవకాశం ఉండే ప్రాంతాలను గుర్తించి ఇలాంటి సంఘటనలు నివారించాలని సూచించారు. అదే విధంగా, గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్ హైవే క్రాసింగ్ వద్ద మురుగు సమస్యను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. సాగర్ కాంప్లెక్స్ వద్ద త్రిమలానగర్, శ్రీశ్రీ హెూమ్స్, మధురా నగర్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి వచ్చే మురుగు నీరు కలిసిపోవడంతో వర్షాకాలంలో స్తానికంగా మురుగు సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు, వర్షపు నీరు సీవరేజ్‌లో కలిసిపోకుండా గ్యాప్ వర్క్ తక్షణమే చేపట్టాలని ఎండీ అధికారులను ఆదేశించారు.అలాగే ఓఅండ్ఎం, ఎస్టీపీ, ప్రాజెక్టు అధికారులు అందరూ సమన్వయంతో సీవరేజ్ నేరుగా మూసీలో చేరకుండా స్థానిక ఎస్టీపీ కి మళ్లించి, శుద్ధి చేసేలాగా పైప్ లైన్ ల ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి సీజీఎం నాగేందర్, జిఎంలు బలరామరాజు, మహేందర్ నాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

## టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అల్లాపూర్‌లో పర్యటన





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహిరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ పరిధిలో సఫ్దార్ నగర్ ఎ, బి, సి అండ్ ఇ బ్లాక్‌లలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. తాగునీరు, భూగర్భ డ్రైనేజీలైన్లు, వీధిదీపాల సుందరీకరణ, మొక్కలు నాటడం వంటి మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన బస్తీ వాసులతో కలిసి విస్తృతంగా చర్చించారు. సఫ్దార్‌నగర్ ఇ బ్లాక్‌లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వన్నంగా ఉందని, మురుగునీరు రోడ్లపై వస్తుండటంతో దోమలు విజృంబిస్తున్నాయని స్థానిక ప్రజలు బండి రమేష్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఇక్కడ మంజీరా పైప్‌లైన్ల మధ్య ఉన్న ప్రాంతాన్ని సుందరీకరణ చేయాలని సూచించారు. ఆయా సమస్యలపై వాటర్ వర్క్స్ జిఎంతో పాటు సంబంధిత అధికారులతో రమేష్ ఫోన్‌లో మాట్లాడి వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, హుస్సేన్, వాజీద్ పాషా, మొయినుద్దీన్, విట్టల్‌రెడ్డి, అబ్దుల్లా, నజీర్, నసీర్, షఫీ, కనకయ్య, జఖీర్, అహ్మద్, రఫి కరీం, ఇమ్రాన్, గోపాల్‌రెడ్డి, పల్లపు వేణు, మోయిజ్, యాదగిరి, సాయి, తులసి తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన కాలనీలో పర్యటించిన కార్పొరేటర్

హయత్ నగర్, మేజర్ న్యూస్: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు చేరి పలు కాలనీలు మీటమునగాయి. దీంతో మంగళవారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఆయా కాలనీలో పర్యటించి, సమస్యపై ఆరా తీశారు. డివిజన్ పరిధిలోని హయత్ నగర్ శివారు ప్రాంతం లో లక్ష్మీ నగర్ కాలనీ, లక్ష్మీ భవాని కా లనీ, పవనగిరి ఫేస్ వన్, బృందావన్ కాలనీలో వర్షం కారణంగా స్మశాన వాటిక ప్రహరీ కూలి వరద నీరు చేరిందని, వెంటనే నీటిని మళ్లించే చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ జిహెచ్ ఎంసి అధికారులను కోరారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సంజీవరెడ్డి, సత్యం, సాయిలు గౌడ్, కోదండ సురేష్, సత్తిరెడ్డి, మహేందర్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవాలయంలో అలరించిన శ్రీ దేవి వైభవం ప్రవచన కార్యక్రమం

## ప్రవచన కర్త జయశ్రీని సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్‌లోని శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత సోమేశ్వర స్వామి వారి దేవాలయంలో వనస్థలిపురం భక్త సమాజం వారు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా మంగళవారం సాయంత్రం మొదటిరోజు శ్రీ మతి పంచాజ్ఞుల జయశ్రీ చే శ్రీ దేవి వైభవం ప్రవచన కార్యక్రమం మహిళా భక్తులు, ఆలయ కమిటి కార్యవర్గ సభ్యుల మధ్య వైభవంగా జరిగింది. ముందుగా ప్రవచ న కార్యక్రమాన్ని ప్రారంభిస్తు దేవాలయ ప్రధాన సభ్యులు సిహెచ్ మంగపతిరావు ప్రవచన కార్యక్రమం ఈ ఆలయంలో నిర్వహించడం ఎంతో అనందదాయకమన్నారు. భక్తులు ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న జయశ్రీ ప్రవచన కార్యక్రమం మూడు రోజులు నిర్వహించడం భక్తులందరికి ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా మహిళా భక్తులు ఈ నవరాత్రల్లో ఆ దేవీ వైభవాన్ని విని తరించాలని పేర్కొన్నారు. జయశ్రీ తన ప్రవచనంతో భక్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గ సభ్యులు ముందుగా ప్రవచన కర్తను పూల మాలలతో సత్కరించి ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభింపచేశారు. వనస్థలిపురం భక్త సమాజం వారు తమకు అవకాశం ఇచ్చిన దేవాలయ కార్యవర్గ సభ్యులకు, భక్తులకు సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, సుగ్గున శ్రీ రాములు ధన్యవాదాలు తెలియజేశారు.

# సలీం జావిద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అంజన్ కుమార్ యాదవ్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. బీఆర్ఎస్ పార్టీ నేత మహమ్మద్ సలీం జావిద్ కుటుంబ సభ్యులను మాజీ ఎంపి, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ పరామర్శించారు. సలీం జావిద్ సతీమణి షరీన్ ఫాతిమా అనారోగ్యంతో చికిత్స పొందుతు ఈ మధ్యకాలంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న అంజన్ కుమార్ యాదవ్ మంగళవారం ఎర్రగడ్డలోని సలీం జావిద్ ఇంటికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైరాన్ని కలిగించారు. అనంతరం అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలను ప్రక్కన పెడితే నేను ఎంపిగా గెలిచి ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి చేసిన కృషిలో సలీం జావిద్ నాకు తోడుగా నిలిచారు. ఆయన భార్యను కోల్పోయి దుక్కంలో ఉన్నారని సమాచారం రావడంతో నేడు సలీం జావిద్‌కు తన ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు అల్లా ఆ కుటుంబానికి ధైర్యాన్ని కలిగించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మిర్జా షోయబ్ బేగ్, సయ్యద్ యూనుస్, అబ్దుల్ గఫార్ ఖాన్, నవాజ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య సంక్షేమ సంఘాలు వారధిగా ఉండాలి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజలకు, ప్రజాప్రతి నిధులకు మధ్య సంక్షేమ సంఘాలు వారధిగా ఉండాలని, కాలనీ అభివృద్ధి దిశగా నూతన సంక్షేమ సంఘం పనిచేయాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూచించారు. మంగళవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి 2బి.హెచ్.కె 7వ బ్లాక్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో మౌలిక వసతుల కల్పనలో సముదాయ వాసులకు, ప్రజాప్రతినిధులకు సంక్షేమ సంఘం సభ్యులు వారధిగా ఉండాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలోని సమస్యల పరిష్కారానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, 2బిహెచ్కె కో- ఆపరేటివ్ సొసైటీ 7వ బ్లాక్ నూతన చైర్మన్ షేక్ అజ్మీరి అహ్మద్, వైస్ చైర్మన్ కె.లక్ష్మీ నరసింహ, సెక్రటరీ ఏ.సునీత మోహన్, కోశాధికారి కె.లావణ్య భాస్కర్, సంయుక్త కార్యదర్శి షాహిన్ శర్మ, మనీష్ శర్మ, సత్యవతి, రోహిణి కృష్ణ, సంధ్యా రాణి, దీపిక తదితరులు పాల్గొన్నారు.



# ఐవీఎఫ్ ల్యాబ్స్‌లో ఏఐని పరిచయం చేసిన నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ

## పిండం ఎంపికలో కచ్చితత్వం, గర్భస్థ ఫలితాల్లో మెరుగుదలకు ఏఐ ఉపయుక్తం




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: అత్యుత్తమ పిండాలను ఎంపిక చేసుకోవడం, తద్వారా గర్భస్థ ఫలితాలను మెరుగుపరుచుకోవడానికి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ తమ ఐవీఎఫ్ ల్యాబ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టింది. అంతర్జాతీయ పరిశోధనల ఫలితాల ప్రకారం, వీటా ఎంబ్రియో అనే ఈ టూల్ ఫలితంగా గర్భస్థ ఫలితాలు 12% మెరుగుపడ్డాయని తేలింది. బంజారాహిల్స్, కూకట్‌పల్లి ప్రాంతాల్లోని తమ కేంద్రాల్లో ఉన్న ఐవీఎఫ్ ల్యాబ్స్‌లో నోవా ఈ ఏఐని ప్రవేశపెట్టింది. ఐవీఎఫ్ ల్యాబ్స్‌లో అత్యుత్తమ పిండాన్ని ఎంపిక చేయడం అనేది ఎంబ్రియాలజిస్టులు చేస్తారు. ప్రతి పిండాన్నీ డబుల్ చెక్ చేసేందుకు ఏఐ ఉపయోగపడుతుంది. సాధారణంగా మనుషులు చూసినప్పుడు కనిపెట్టలేని అనేక అంశాలను అది గుర్తిస్తుంది. తద్వారా కచ్చితత్వాన్ని పెంచి, ఐవీఎఫ్ సైకిల్ టైంలైన్లను తగ్గిస్తుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ కేంద్రం క్లినికల్ డైరెక్టర్, ఫెర్టిలిటీ నిపుణురాలు డాక్టర్ హిమదీప్తి మాట్లాడుతూ, "ప్రస్తుతం మన దేశంలో ప్రతి నాలుగు జంటల్లో ఒకరికి సంతానరాహిత్య సమస్యలు ఉంటున్నాయి. అందువల్ల ఫెర్టిలిటీ చికిత్సల్లో మరింత కచ్చితత్వం అవసరం. పిండం ఎంపిక కోసం మా ఐవీఎఫ్ ల్యాబ్స్‌లో ఏఐని సమకూర్చుకున్నాం. మా ఎంబ్రియాలజిస్టులు ఒక పిండాన్ని విశ్లేషించిన తర్వాత ఆ పిండం ఎదుగుదల, నాణ్యత ఎలా ఉంటాయన్న విషయాన్ని తెలుసుకోవడానికి వారు ఏఐ టూల్ ఉపయోగిస్తారు. ఇది మరింత కచ్చితంగా అంచనా వేయడం ద్వారా ల్యాబ్ శాస్త్రవేత్తలు (ఎంబ్రియాలజిస్టులు) పిండాన్ని ఎంచుకోగలరు. నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీలో, 90% ఐవీఎఫ్ సైకిళ్లను ఆ జంట సొంత అండాలు, శుక్రకణాలతోనే చేస్తాం. తద్వారా పిండం ఎంపికలో కచ్చితత్వాన్ని పెంచుతాం. ఐవీఎఫ్ లాంటి చికిత్సలతో టెక్నాలజీ ఉపయోగం, వైద్యపరిజ్ఞానం వల్ల రోగులకు మరింత పారదర్శకత, విశ్వాసం కలుగుతాయి. తమ సొంత అండాలు,శుక్రకణాలే వాడుతున్నారా అని కనీసం 30% మంది జంటలు అడుగుతారని నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీలోని సంతానసాఫల్య నిపుణులు గుర్తించారు. మా దగ్గర ఎలక్ట్రానిక్ విట్నెసింగ్ సిస్టమ్స్ ఉపయోగిస్తాం. దీనిద్వారా అన్ని పిండాలను ట్రాక్ చేయొచ్చు. దీనిద్వారా ప్రతి శాంపిల్‌కు ఒక విభిన్నమైన బార్‌కోడ్ లేదా చిప్ ఉంటుంది. ఏ ప్రొసీజర్ చేసేముందైనా సిస్టమ్ వీటిని డబుల్ చెక్ చేస్తుంది. ఏదైనా మ్యాచ్ కాకపోతే వెంటనే ఐవీఎఫ్ ల్యాబ్‌లో ఉన్న ఎంబ్రియాలజిస్టులను అప్రమత్తం చేస్తుంది. దీనివల్ల ప్రతి దశలోనూ రియల్‌టైంలో పరీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సంతానరాహిత్య సమస్యలున్న జంటల్లో గమనించిన మార్పులు గర్భం దాల్చే వయసు మరింతగా పెరిగిపోవడం వల్లనే ఎక్కువమంది ఐవీఎఫ్ చికిత్సలకు రావాల్సి వస్తోందని నోవా ఐవీఎఫ్‌లోని ఫెర్టిలిటీ నిపుణులు గమనించారు. ఐదారేళ్ల క్రితంలా కాకుండా ఇప్పుడు ఎండోమెట్రియోసిస్ లేదా ట్యూబులు బ్లాక్ కావడం లాంటి సమస్యలతోనే ఎక్కువమంది ఫెర్టిలిటీ చికిత్సలకు వస్తున్నారు. వయసు వల్ల, జీవనశైలి వల్ల కూడా సంతానసాఫల్యం తగ్గుతోంది. అందుకే వీరు ఐవీఎఫ్ లాంటి చికిత్సలకు రావాల్సి వస్తోంది.నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ కేంద్రంలోసీనియర్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ దుర్గ వైట్ల మాట్లాడుతూ, "మహిళలు 30లు,40ల చివర్లో వస్తున్నారు. వాళ్లలో సహజంగానే వయసు కారణంగా అండాల సంఖ్య, నాణ్యత తగ్గిపోయి ఫెర్టిలిటీ సమస్యలు వస్తున్నాయి. మొత్తం ఫెర్టిలిటీ కేసుల్లో మగవారి వల్ల వచ్చే సమస్యలు 30-40% ఉంటున్నాయి. అవి ప్రధానంగా ఒత్తిడి, జీవనశైలి అలవాట్లు, స్టెరాయిడ్ల వాడకం ఎక్కువ కావడం వల్ల వస్తున్నాయి. మహిళల్లో 25-30% మందికి పీసీఓఎస్, ఎండోమెట్రియోసిస్, అండాలు తక్కువగా విడుదల కావడం లాంటివి ఉంటున్నాయి. 20ల చివర్లో ఉన్నవారికీ ఇలాంటి సమస్యలు రావడంతో వారికీ చికిత్సలు అవసరం పడుతున్నాయి. జంటలు తప్పనిసరిగా తమ ఫెర్టిలిటీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలి, చికిత్సలకు ఆలస్యం చేయకూడదు. ఎందుకంటే ఫెర్టిలిటీ చికిత్సలు విజయవంతం కావడంలో వయసుదే చాలా కీలకపాత్ర. గతం కంటే ఫెర్టిలిటీ ఆరోగ్యంపై అవగాహన పెరిగింది. ఏడాదికి కనీసం 50-100 మంది ఎగ్ ఫ్రీజింగ్ గురించి అడుగుతున్నారు. పెళ్లికాని మహిళలే దీనికి వస్తున్నారు. వీరిలో వాణిజ్యవేత్తలు, ఐటీ, వైద్యరంగం, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాల్లో పనిచేస్తున్న మహిళలు ఉంటున్నారు. క్యాన్సర్, ఎండోమెట్రియోసిస్ లాంటి సమస్యలు ఉన్నా కూడా ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోవచ్చని చెప్పారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, ఏఎస్‌రావు నగర్ ప్రాంతాల్లో నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ కేంద్రాలున్నాయి. తెలంగాణలోని వరంగల్‌లో కూడా నోవా ఐవీఎఫ్ తన ఉనికిని విస్తరించింది. ఫెర్టిలిటీ విషయంలో సమగ్ర చికిత్సలు నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీలో దొరుకుతాయి. ఇక్కడ మంచి పరికరాలున్నల్యాబ్, అత్యాధునిక టెక్నాలజీలతో ఫెర్టిలిటీ చికిత్సలు అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరిస్తారు.

# ఘనంగా మహారాజా శ్రీ అగ్రసేన్ జీ 5149వ జయంతి వేడుకలు

## ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ అగర్వాల్ సమాజం మహారాజా శ్రీ అగ్రసేన్ జీ 5149వ జయంతి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది. పెద్ద సంఖ్యలో సమాజ సభ్యులు తమ కుటుంబాలతో పాల్గొన్నారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, నరేంద్ర గోయల్, సురేష్ అగర్వాల్, గోపాల్ మోర్, బద్రివిశాల్ బన్సల్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహారాజా శ్రీ అగ్రసేన్ జీ 5149వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ చారి, మాజీ ఎంపీ డాక్టర్ గిరీష్ కుమార్ సంఘి, అర్బన్ కంపెనీ సీఈఓ వరుణ్ ఖైతాన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, అగర్వాల్ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 5,000 సంవత్సరాల క్రితం మహారాజా అగ్రసేన్ స్థాపించిన సామాజిక సేవ, సమాజ అభివృద్ధి మరియు ఒక రూపాయికి ఒక ఇటుక అనే సూత్రాలు నేటికీ సంబంధితంగా ఉన్నాయనీ తెలిపారు. అగర్వాల్ సమాజం దేశ ఆదాయంలో 20 శాతం వాటాను అందిస్తుందన్నారు. అగర్వాల్ సమాజానికి చెందిన వ్యవస్థాపకులు , వ్యాపారవేత్తలు కూడా తెలంగాణ ఆర్థిక వృద్ధికి దోహదపడుతున్నారని , భవిష్యత్తులో పెట్టుబడి పెట్టాలని మంత్రి పేర్కొన్నారు. అగర్వాల్ కమ్యూనిటీ ఆహారదానం, గోసంరక్షణ, వితంతు పెన్షన్లు మరియు మహిళా సాధికారత వంటి ముఖ్యమైన పనులలో నిమగ్నమై ఉంది. అగర్వాల్ కమ్యూనిటీకి తెలంగాణలో దాదాపు 300,000 మంది సభ్యులు ఉన్నారనీ, కమ్యూనిటీ యొక్క 112 శాఖలు ఇతరులకు సహాయం చేయడంలో మరియు సేవ చేయడంలో చురుకుగా నిమగ్నమై ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ వేణుగోపాలచారి అగ్రసేన్ జయంతి సందర్భంగా సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు, అగర్వాల్ కమ్యూనిటీ ఐక్యతతో పనిచేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి "రైజింగ్ తెలంగాణ" లక్ష్యంలో పెట్టుబడి పెట్టడం ద్వారా రాష్ట్ర పురోగతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ, తాను 81 రోజులు పదవిలో పూర్తి చేసుకున్నానని, ప్రస్తుతం రెండు లక్ష్యాలను కలిగి ఉన్నానని అన్నారు: ఒకటి సభ్యత్వ కార్యక్రమం ద్వారా 100,000 మంది సభ్యులను సంఘానికి చేర్చడం, మరొకటి డిసెంబర్ నాటికి ప్రారంభించనున్న ప్రివిలేజ్ కార్డ్ సౌకర్యం ద్వారా 400 మందికి పైగా సేవా ప్రదాతలను జోడించడం. సహ మంత్రి , జయంతి చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ సీమా జైన్ అందరినీ స్వాగతించారు. మాజీ ఎంపీ డాక్టర్ గిరీష్ సంఘి మరియు అర్బన్ కంపెనీ సిఇఒ వరుణ్ ఖైతాన్ (అతని తండ్రి నరేంద్ర ఖైతాన్ అందుకున్నారు) అగ్రరత్నతో సత్కరించబడ్డారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ విమానాశ్రయం డిఐజి ఎస్.కె. మోహంకా, కమాండెంట్ ఓం హరి, స్పాన్సర్లు వినోద్ అగర్వాల్, దీపాలి అగర్వాల్, అక్షయ్ పిట్టి, నరేంద్ర గోయల్, రాజేష్ కుమార్ అగర్వాల్, సునీల్ పటోడియా, వివేక్ సింగ్, అనిరుధ్ గుప్తా, వేదిక స్పాన్సర్ కిషన్ అగర్వాల్, సొసైటీ మాజీ అధ్యక్షుడు మరియు సలహాదారు బద్రివిశాల్ బన్సాల్, డాక్టర్ అంజని కుమార్ అగర్వాల్, చంద్రకాంత్ దకోటియా పాల్గొన్నారు.

# మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో మస్తాన్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ, మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి, అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, విటీమ్ అద్యక్షుడు దేవరింటి మస్తాన్ రెడ్డి మహేందర్ రెడ్డి నివాసంలో కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో ఉంటూ అనేక పదువులకు న్యాయం చేసిన మహేందర్‌రెడ్డి మరిన్ని ఉన్నత పదువులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు మస్తాన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్‌రెడ్డి, పవన్ కుమార్, శర్మ శాంసుందర్, రమేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

## ఉప ఎన్నికల్లో అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## బూత్ స్థాయి నాయకులతో బాబా ఫసియుద్దీన్ సమావేశం



బోరబండ, మేజర్‌న్యూస్ : వచ్చే ఉప ఎన్నికల్లో జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం పార్టీ శ్రేణులంతా శ్రమించి సత్తా చాటాలని బోరబండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్ స్థాయి నాయకులతో మాజీ నగర డిప్యూటీ మేయర్, బోరబండ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, ఖమ్మం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మహమ్మద్ ముస్తఫాతో కలిసి సమావేశం నిర్వహించారు. బోరబండ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకుని వెల్లాలని కోరారు. అలాగే సమస్యలుంటే పరిష్కారానికి కృషి చేసేందుకు నా దృష్టికి తీసుకురావాలని ఎన్ఆర్ఆర్‌పురం సైట్1, సైట్2, 3, 4, 5, భారత్‌నగర్, బాబా సైలాని నగర్, స్వరాజ్‌నగర్‌లలో ఉన్న బూత్ కమిటీల ఇన్‌చార్జిలతో సమావేశం ఏర్పాటు చేసారు. అనంతరం బూత్ ఇన్‌చార్జిలకు, బూత్ కమిటీ సభ్యులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు రాబోయే ఉప ఎన్నికల సందర్భంగా పలు సూచనలు చేసారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, ఆరు గ్యారంటీ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంజిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జమీల్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అశోక్, మహేష్ కాసుల, తాహేర్, నిజాం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ








హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలోని ఆనంద్ నగర్ కాలనీలో ఓ మహిళ మడలో నుంచి గొలుసు చోరీ జరిగింది. నాగోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆనంద్ నగర్ రోడ్ నెంబర్ ఫోర్ లో నివాసముంటున్న ధూళిపాల ధనలక్ష్మి ఇంట్లో ఒంటరిగా ఉంటుంది. మంగళవారం ఉదయం ముఖానికి ముసుగు ధరించి ఒక గుర్తు తెలియని మహిళ ఇంట్లోకి ప్రవేశించింది. వంట చేస్తున్న ధనలక్ష్మి మెడలో నుంచి గొలుసు లాక్కుని నోటికి ప్లాస్టర్ వేసి వెళ్ళింది. భయాందోళనకు గురైన మహిళ ఇంట్లో నుంచి బయటకు వచ్చి స్థానికులకు తెలుపగా వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సీసీ కెమెరాల ఆధారంగా ప్రొద్దుటూరులో కూడా కు చెందిన మహిళ స్రవంతిగా గుర్తించి అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించినట్లు వివరించారు.

## మెడికవర్ హాస్పిటల్స్‌లో .. 2 సంవత్సరాలో 2 వేల ప్లాస్టిక్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీలు విజయవంతం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే, డాక్టర్ రాజశేఖర్ మాదల మరియు వారి బృందం మెడికవర్ హాస్పిటల్స్‌లో 2,000కు పైగా పునర్నిర్మాణ కాస్మెటిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్రచికిత్సల ద్వారా అనేకమంది రోగులు తమ ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందుతూ, కొత్త జీవన ప్రస్థానాన్ని ఆరంభించారు. పుట్టుకతో పెదవుల చీలికతో బాధపడే చిన్నారుల నుండి, ప్రమాదాల్లో గాయపడ్డ వారు, అలాగే ముఖ ఆకృతిలో మార్పులు, రొమ్ము శస్త్రచికిత్సలు, గడ్డం మరియు దవడ ఆకృతి సవరణలు, యోని పునరుజ్జీవనం, మరియు పూర్తి శరీర సౌందర్యం కోసం వచ్చే వయోజనుల వరకు, ప్రతి రోగి అవసరాలకు అనుగుణంగా శస్త్రచికిత్సలు అందించబడ్డాయి. ఇవి కేవలం శారీరక మార్పులకే పరిమితం కాకుండా,రోగుల వ్యక్తిగత సంబంధాలు ,లైంగిక ఆరోగ్యం,కుటుంబ జీవితంలో సంతోషాన్ని పెంచాయి. ఈ మార్పులు శస్త్రచికిత్సలు రోగుల సంపూర్ణ శ్రేయస్సుపై చూపిన విశిష్ట ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి."ప్రతి రోగి జీవితంలో ఒక ప్రత్యేక కథ దాగి ఉంటుంది. శస్త్రచికిత్స తర్వాత వారు ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందడం, తమను తాము ఆకర్షణీయంగా భావించడం, సంబంధాల ను మెరుగుపరుచుకోవడం, కుటుంబంలో ఆనందంగా జీవించడం చూడటం మాకు అపారమైన సంతృప్తిని ఇస్తుందని మెడికవర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ ప్లాస్టిక్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ రాజశేఖర్ మాదల అన్నారు. "గత రెండు సంవత్సరాలలో 2,000 మందికి పైగా రోగులకు మేము కేవలం వారి రూపాన్ని మాత్రమే కాదు, వారి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, మరియు జీవన నాణ్యతను కూడా తిరిగి అందించగలిగాము." అధునాతన శస్త్రచికిత్సా సాంకేతికతలు, వ్యక్తిగత సంరక్షణ,శ్రద్ధతో కూడిన ఆఫ్టర్‌కేర్ ద్వారా, డాక్టర్ మాదల బృందం ప్రతి శస్త్రచికిత్సను అది పునర్నిర్మాణమైనా, సౌందర్యపరమైనదైనా, లేదా సన్నిహితమైనదైన, రోగుల శారీరక పునరుద్ధరణ, మానసిక శ్రేయస్సు, జీవనోత్సాహాన్ని పెంపొందించే మార్గంగా మలుస్తోంది. ఈ విజయానికి తోడ్పడిన నిపుణుల బృందంలో జనరల్ సర్జన్ డాక్టర్ వెంకట్ పవన్, డాక్టర్ కౌశిక్, ట్రామా సర్జన్ డాక్టర్ దామోదర్, అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ వేణుగోపాల్ ముఖ్యపాత్ర పోషించారు. వారి సమన్వయం కృషి వలన ప్రతి శస్త్రచికిత్స రోగుల కోసం మరింత సురక్షితంగా,సమగ్రంగా, విజయవంతంగా పూర్తవుతోంది.

## జీవితకాల బ్యాటరీతో మ్యాటర్ ఏరా 5000 బైక్ ఆవిష్కరణ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : భారత విద్యుత్ వాహన రంగంలో కొత్త అధ్యాయాన్ని రాసే క్రమంలో మాటర్ సంస్థ హైదరాబాద్‌లో తన ప్రీమియమ్ 'ఏరా 5000' విద్యుత్ మోటార్‌బైకును ఆవిష్కరించింది.ఈ వాహనానికి దేశంలోనే తొలిసారిగా జీవితకాల బ్యాటరీ హామీని అందించడం ప్రత్యేకత.సంస్థ వినూత్నంగా రూపొందించిన 22వ శతాబ్దం యాజమాన్య ప్రణాళిక లో నెలవారీ సభ్యత్వం, 'ఇప్పుడే తీసుకో%–%తరువాత చెల్లించు' సౌకర్యం, పెట్రోల్ ఖర్చుతో సమానంగా వాయిదా రూపంలో చెల్లింపుల అవకాశాలు ఉన్నాయి. దీంతో రైడర్లు మూడు సంవత్సరాల్లో లక్ష రూపాయల వరకు ఆదా చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది. ఈ సందర్భంగా మాటర్ గ్రూప్ సీఈఓ మోహల్ లాల్‌భాయి మాట్లాడుతూ "హైదరాబాద్‌లో మన ఇన్నోవేటివ్ ఇన్ ఇండియా మొబిలిటీని లాంచ్ చేయడం తమకు సంతోషంగా ఉందన్నారు. రైడర్లు ఇప్పుడు పెట్రోల్ ఖర్చుతోనే 'ఏరా'ని పొందవచ్చని , భవిష్యత్తు మొబిలిటీ ఫ్లెక్సిబుల్, ఆర్థికపరంగా, రైడర్-ఫస్ట్ దృష్టితో రూపొందించాం" అని తెలిపారు.

## కప్రాయి చెరువు నుండి బతుకమ్మ కుంట మీదుగా కుమ్మరి కుంట వరకు వరద కాలువ

### ప్రణాళికలు సిద్ధం చేసి రాబోయే వర్షాకాలం నాటికి వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

### బిఎన్‌రెడ్డినగర్ వరద ముంపు కాలనీల పర్యటనలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం కాలనీ, స్నేహమయినగర్, వినూత్న ఎన్‌క్లేవ్, గాంధీనగర్, గాంధీనగర్‌సౌత్, అఖిలాండేశ్వరినగర్ కాలనీ పూర్తిగా వరద ముంపుకు గురైన నేపద్యంలో మంగళవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆయా కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు కలుగుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, గుర్రంగూడ ఫారెస్ట్‌లోని రాగికుంట నుండి గాంధీనగర్, స్నేహమయినగర్, పివిఆర్ కాలనీ, సామనగర్ నుండి కుమ్మరికుంట వరకు వరద కాలువ నిర్మాణం కోసం, హరిహరపురంకాలనీలోని కప్రాయి చెరువు నుండి వివేకానంద విగ్రహం, శివసింధూచౌరస్తా, శివాలయం, గౌతమినగర్, బతుకమ్మకుంట మీదుగా కుమ్మరికుంట వరకు వరద కాలువ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి వచ్చే సంవత్సరం వర్షాకాలం వచ్చే లోపు వరద ముంపు సమస్య తీర్చే విధంగా కృషి చేస్తున్నామని సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనిల్‌చౌదరి, డివిజన్ బారాస పార్టీ ఉపాధ్యక్షులు సందీప్‌రెడ్డి, కాజా శ్రీనివాస్, రషీద్, నరేష్, అమర్త్య,



స్నేహమయినగర్ కాలనీ అధ్యక్షులు రామాంజనేయులు, హరిహరపురం కాలనీ గౌరవ అధ్యక్షులు కళ్లెం విష్ణువర్ధన్‌రెడ్డి, అధ్యక్షులు శంకర్‌గౌడ్, గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు సామంతుల మల్లారెడ్డి, గాంధీనగర్ సౌత్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు పి. కృష్ణ, గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతిలో బతుకమ్మ ఆట పాట వేడుకలకు మహిళలకు అనుమతి ఇవ్వండి



మంత్రి జూపల్లిని కోరిన కౌలె జగన్నాదం, విశ్వకర్మ మహిళా ప్రతినిదులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నగరంలోని రవీంద్రభారతిలో మహిళలందరు బతుకమ్మ ఆట పాట వేడుకల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరుతు అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, మహిళా ప్రతినిధులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావును కోరుతు వినతి పత్రం అందజేశారు. సానకూలంగా స్పందించిన మంత్రి మహిళలంతా వేడుకలు నిర్వహించుకోవడానికి అనుమతి ఇచ్చారని జగన్నాదం తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలతో ఈనెల 28వ తేదీన తరలి వచ్చి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌలె తేజశ్రీ, నారాయణదాస్‌జ్యోతి, పట్నాల సావిత్రి, నారోజు బాగ్యరేఖ, గంగాభవాని, ఇందిరాల అశ్విని, మంజుల, సంకోజు లింగాచారి, గుండోజు గంగాధర్, ఆవంచ మురళి, పడాల సతీష్‌చారి, కనపర్తి లక్ష్మణాచారి, కాసోజు శ్రీనివాస్, కొల్లోజు సురేష్‌చారి తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యలపై బస్తీబాట : కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : డివిజన్ పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ పలు బస్తీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె రానాప్రతాప్ నగర్, కేఎస్ఆర్ నగర్, ఆర్‌కె సొసైటీ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్‌తో పాటు టిజిఎస్‌పిడిసిఎల్ డిఇ శ్యామ్ కుమార్, ఎఇ రాకేష్ గౌడ్ వారి సిబ్బందితో కలిసి బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో కార్పొరేటర్ విద్యుత్ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ఎల్‌టి లూస్ లైన్స్ సరిదిద్దడం, విరిగిన పోల్స్ స్థానంలో కొత్త పోల్స్ ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్‌లను షిఫ్టింగ్ చేయడం, ఇండ్లపై వెళ్ళే విద్యుత్ లైన్లను మార్చడం వంటి సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇనస్పెక్టర్, లైన్‌మెన్, కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, షేక్ సుభాన్, అబ్దుల్, రజాక్, మాధవచారి, వెంకటేష్, శివ, యోగి రాజు, చాంద్‌మియా, బాలారాజ్, లింగం, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## పట్నం మహేందర్‌రెడ్డికి ముద్దగౌని శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ శాసనమండలి ఛీఫ్ విప్, మజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి పిసిసి మాజీ కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, చంపాపేట్ మాజీ కార్పోరేటర్ సామ రమణారెడ్డి, జిహెచ్‌ఎంసి మాజీ కో ఆప్షన్ సభ్యురాలు మల్లారపు శాలిని, మైనార్టీ నాయకులు యండి జానిమియా, పటోళ్ల మాధవరెడ్డి, పల్లె కృష్ణాగౌడ్‌లు బంజారా హిల్స్‌లోని పట్నం నివాసానికి తరలివెళ్లి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రిగా ఉన్న సమయంలో ఎల్బీనగర్ నియోజవకర్గానికి అందించిన అభివృద్ధి విషయంపై చర్చించుకున్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మిరియాల ప్రీతం



చందానగర్,మేజర్ న్యూస్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందానగర్ డివిజన్ ఇందిరానగర్‌లో ఏర్పాటుచేసిన అమ్మవారిని మొదటి రోజు మిరియాల ప్రీతం స్థానికులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని,అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాన్ని ఇందిరా నగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి , కళ్యాణ్, శివ, నరేష్, విజయ్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో బీజేపీ మాజీ కార్పొరేటర్ స్వరూప రవిప్రసాద్ గౌడ్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పార్సిగుట్ట అశోక్ నగర్‌లో జై భవాని ప్రిన్సిపాల్ భవాని ఫ్రెండ్స్ నిర్వహించిన దుర్గామాత పూజల మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జై భవాణి వారు ఈ నవరాత్రులు రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి బస్తీవాసులందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతారని స్వరూప గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమాపతి, శేఖరచారి, భాస్కర్ గౌడ్, ప్రభ, హేమలత, తదితర బస్తీవాసులు పాల్గొన్నారు.

# 'నిరుద్యోగులకు అండగా ఉంటాం' : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీకి రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచ ంద్రరావు నిరుద్యోగ విద్యార్థులను కలిసారు. నిరుద్యోగులకు అండగా బీజేపీ నిలుస్తుందని రామచంద్రరావు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలని కోరారు. రాంగనగర్ కార్పొరేటర్ రవి చారి, బీజేపీ నేత ఏ.వినయ్‌కుమార్, బీజేపీ నేతలు రాంచంద్రరావుతో పాటు లైబ్రరీకి వచ్చిన వారిలో ఉన్నారు.రాజకీయ నేతలు తమ అధికారం కోసం నిరుద్యోగులను పావుగా వాడుకుంటుందని లైబ్రరీ విద్యార్థులు ఈ సందర్భంగా ఆరోపించారు. పార్టీల నేతలు ఎవ్వరూ లైబ్రరీకి వచ్చి ధర్నాలు చేయవద్దని సూచించడం జరిగింది.విద్యార్థులకు అండగా అశోక్‌సార్‌చేస్తున్న ఆమరణ దీక్షకు విద్యార్థులు సంఘీభావం తెలిపారు. బుధవారం సాయంత్రం లోపు ప్రభుత్వం అశోక్‌సార్ డిమాండ్ల సాధనకోసం చర్చకు రావాలని లేకుంటే తీవ్ర ప్రతిచర్యలు ఉంటాయని విద్యార్థులు హెచ్చరించారు.అశోక్‌సార్‌కు మెరుగైన వైద్యం అందివ్వాలని, ఓ మేధావిని ప్రభుత్వం కాపాడాలని కోరారు.ఎలాంటి ఆందోళనలు జరగకుండా పోలీసు సిబ్బంది వ్యూహాత్మకంగా వ్యవహరించారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్



# అబ్నార్మల్ సైకాలజీ పుస్తకావిష్కరణ





హయత్ నగర్, మేజర్ న్యూస్‌బీ తెలంగాణ రాష్ట్ర పోలీస్ హెడ్ కోటర్స్ లో సీనియర్ సైకాలజిస్ట్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు రచించిన అబ్నార్మల్ సైకాలజీ పుస్తకావిష్కరణ జరిగింది. మంగళవారం డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెూమియోపతి డాక్టర్ల సంఘం అధ్యక్షుడు డా. అశోక్ పాల్గొన్నారు.

# కవయిత్రి మాధురి ఇంగువకు గౌరవ డాక్టరేట్!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో కవయిత్రి, గాయని మాధురి ఇంగువ కు తెలుగు సాహితీ రంగంలో విశేష కృషి చేస్తున్నందుకు నగరంలో జరిగే సంస్థ జాతీయ పురస్కారాల ప్రదాన సభలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్నారు. ఘనసన్మానం కూడా ఉంటుంది.బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈ వేడుక ఉంటుంది. ఈనెల 28న ఈ వేడుక ఉంటుంది. ఈమేరకు కవయిత్రి మాధురి ఇంగువ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# నామాలగుండు ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నామాలగుండు వీర ఆంజనేయ స్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మొదటి రోజు అమ్మవారికి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చందర్‌ను ఆలయ అధికారులు, పురోహితులు ఆశీర్వచనం చేసి సన్మానించారు.

# అభినందన...!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రెతిఫైల్ బస్‌స్టాప్ చౌరస్తాలో వానతో పాడైన రోడ్డు గుంటలను పూడ్చివేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు,జీహెచ్ఎంసీ సిబ్బంది చేస్తున్న ఈ ప్రయిత్నానికి వాహనదారులు అభినందనలు తెలుపుతున్నారు.

# బలమైన వరి మెరుగైన పంట : భారతీయ రైతుల కోసం ధనుకా అగ్రిటెక్ నిపుణుల మార్గదర్శిని

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : అక్టోబర్‌లో వరి పంట కోత సమీపిస్తున్న తరుణంలో, వాతావరణ మార్పులు, అనిశ్చిత మాన్సూన్ వర్షాలు, కీటకాల దాడులు రైతుల్లో ఆందోళన పెంచుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అధిక ఆర్ద్రత కారణంగా కీటకాలు, శిలీంద్ర వ్యాధులు విస్తరిస్తూ, పంట దిగుబడిని మాత్రమే కాకుండా ధాన్యం నాణ్యతను కూడా ముప్పు కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితిలో రైతులు వాతావరణ నిరోధక వ్యవసాయ పద్ధతులు, సమర్థవంతమైన పంట రక్షణ వ్యూహాలను అనుసరించడం అత్యవసరం.ధనుకా అగ్రిటెక్ వ్యవసాయ రంగానికి ఆధునిక, పర్యావరణహిత ఉత్పత్తులను అందిస్తూ, ఈ కీలక సమయంలో రైతుల పంటలను రక్షించడం తన ప్రధాన లక్ష్యంగా కొనసాగిస్తోంది.తేమ- నీటి నిర్వహణఅనిశ్చిత వర్షపాతం కారణంగా వరి బియ్యాల్లో నీటి నిల్వలు లేదా ఒక్కసారిగా ఎండబారడం జరుగుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి రైతులు ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్ (ఎడబ్ల్యూడి) పద్ధతిని అనుసరించాలి. ఇది నీటిని ఆదా చేయడమే కాక మట్టిలో గాలి ప్రవేశాన్ని పెంచుతుంది. సక్రమ బండ్లు వేయడం, లేజర్ ల్యాండ్ లెవెలింగ్ వంటి సాంకేతికతలు నీరు సమానంగా పంపిణీ కావడానికి దోహదం చేస్తాయి. ఇవి బ్రౌన్ ప్లాన్‌హాపర్ వంటి కీటకాల పెరుగుదలను కూడా నియంత్రిస్తాయి.మట్టి, పోషక ఆరోగ్యం ఆరోగ్యకరమైన మట్టి బలమైన పంటకు పునాది. పచ్చి ఎరువులు, బయోఫెర్టిలైజర్లు, సేంద్రియ ఎరువులు ఉపయోగించడం ద్వారా మట్టిసారం పెరుగుతుంది. జింక్, ఐరన్ వంటి సూక్ష్మపోషకాలు వాడటం ద్వారా ధాన్యంలో గింజల నింపుదల మెరుగుపడుతుంది. వాతావరణ నిరోధక వరిజాతులను వాడటం రైతులకు మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో సహాయపడుతుంది.కీటక, వ్యాధి నియంత్రణ కోత సమీపిస్తున్న సమయంలో స్టెమ్ బోరర్, బ్రౌన్ ప్లాన్‌హాపర్, గాల్ మిడ్జ్, లీఫ్ ఫోల్డర్ వంటి కీటకాలు, అలాగే బ్లాస్ట్, షీత్ బ్లైట్, బ్యాక్టీరియల్ లీఫ్ బ్లైట్ వంటి వ్యాధులు తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉంది. వీటిని నివారించడానికి ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ (ఐపీఎం) పద్ధతులు ముఖ్యమైనవి. ఫెరోమోన్, లైట్ ట్రాప్స్ ద్వారా ముందస్తు గుర్తింపు సాధ్యమవుతుంది. వేప ఆధారిత సూక్ష్మజీవ ఉత్పత్తులు సహజంగా కీటకాలను అణచివేస్తాయి. సిస్టమిక్ ఇన్సెక్టిసైడ్లు స్టెమ్ బోరర్, హాపర్స్‌పై సమర్థంగా పనిచేస్తాయి. అదేవిధంగా రక్షణాత్మక, వైద్యక లక్షణాలు కలిగిన డ్యూయల్ పర్పస్ ఫంగిసైడ్లు వాడటం ద్వారా శిలీంద్ర వ్యాధుల వ్యాప్తిని అడ్డుకోవచ్చు.



నవరాత్రోత్సవములలో భాగంగా రెండవ రోజు మంగళవారం శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో శ్రీ గాయత్రి మాత అలంకారములో దర్శనమిస్తున్న అమ్మవారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

# బతుకమ్మ కవితాగానం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : దేవకీ దేవి ప్రముఖ రచయిత్రిని ఆత్మీయంగా సత్కరించారు కవులు,కవయిత్రులు. తెలంగాణ ప్రజాసాంస్కృతిక వేదిక ,తెలంగాణసాహితీ ఆధ్వర్యంలో బతుకమ్మ కవితాగానం ఎస్వీకేలో జరిగింది. నస్రీన్ ఖాన్, యాకమ్మ, అరుణజ్యోతి, సలీమా,మోహనక్రిష్ణ, భూపతి వెంకటేశ్వర్లు,సుధ పాల్గొన్నారు.

# 'సౌందర్యలహరి పారాయణం'-గీతామూర్తి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :సౌందర్యలహరి పారాయణం జరిగింది. ప్రవచన కర్త కొండూరి పద్మావతి ఈ వేడుకలో పాల్గొన్నారు శ్రీమహాలక్ష్మి ఆలయం కరీంనగర్‌లో జరిగింది ఈ పండుగ. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతామూర్తి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ, రాష్ట్రకార్యదర్శి వేముల అశోక్, నేతలు శోభారెడ్డి, మీనాక్షి, ఉమ, శ్రీనివాస్, ఉమారాణి పాల్గొన్నారు.

# ఎస్ఆర్ డీపీ, ఎస్ఎన్ డీపీ ,హెచ్ -సిటీప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలే

**● పనులు ఆశించిన వేగంగా జరగకపోవడంపై కమిషనర్ ఇంజనీర్లపై ఆగ్రహం ● పనితీరు మార్చుకోవాలి.. లేదంటే చర్యలు తప్పవు ● సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్**






హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : నగరంలో ట్రాఫిక్? ఇబ్బందులు దూరం చేసేందుకు చేపట్టిన ఎస్ఆర్ డీపీ,హెచ్ %-% సిటీ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో మంగళవారం కమిషనర్ ఆర్ వి కర్ణన్ నగరంలోని అన్ని జోన్ లలో చేపడుతున్న ఎస్ఎన్ డీపీ, హెచ్ %-% సిటీ ప్రాజెక్టులు , స్ట్రాటజిక్ రోడ్డు డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (%హా=ఞా%), లేక్ ల అభివృధి, స్టార్మ్ వాటర్ డ్రైన్ పనుల పురోగతి పై జోనల్ కమిషనర్ లు , ప్రాజెక్ట్ ఇంజనీర్ లు, ప్లానింగ్ , ఇరిగేషన్,భూ సేకరణ అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ఇంజనీరింగ్ అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒక్కో ప్రాజెక్ట్ పురోగతిని కమిషనర్ కు వివరించారు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ప్రతిబంధకాలు, క్షేత్ర స్థాయి సవాళ్లు, పెండింగ్ పనులు, అందుకు గల కారణాలను తెలిపారు. ఎస్ఆర్ డీపీ, ఎస్ఎన్ డీపీ కింద చేపట్టిన పనులు ప్రారంభించి చాలా రోజులైనందున వేగంగా పూర్తి చేసేందుకు మిషన్ మోడ్ లో పనిచేయాలన్నారు.6 జోనల్ ల పరిధిలో లేక్ ల అభివృద్ధిలో భాగంగా 83 పనులు చేపట్టగా 25 పనులు మాత్రమే ప్రారంభం కావడం, లేక్స్ అభివృద్ధి, పునరుద్ధరణ పనులు స్లో గా జరగడంపై కమిషనర్ మండి పడ్డారు. ఇరిగేషన్ ఇంజనీర్లు సరిగా పనిచేస్తలేరు. వారం రోజుల్లో లేక్స్ అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ల ద్వారా క్షేత్రస్థాయి తాజా రిపోర్టు తీసుకుంటామన్నారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.జోనల్ అధికారులు తమ పరిధిలో జరుగుతున్న లేక్స్ అభివృద్ధి పై సమీక్షించి చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్, సుందరీకరణ, మురుగు కాల్వల మళ్లింపు పనులు వేగంగా జరిగేలా చూడాలని చెప్పారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల వేగంగా పూర్తికి కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రాజెక్ట్ ల పూర్తికి నిధుల కొరత లేదన్నారు.యుటిలిటీ షిఫ్టింగ్, పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఇష్యూస్ ఏమైనా ప్రభుత్వం వద్ద పెండింగ్ ఉంటే తనకు తెలియజేస్తే వెంటనే క్లియర్ చేస్తానని చెప్పారు. పనులు జరిగే ప్రదేశాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీస్ లతో ప్లాన్ చేసుకోవాలని చెప్పారు. ఈ నెల 25 వ తేదీలోగా ఫలక్ నామా %=హదీ% నీ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలనీ ఇంజనీర్లను ఆదేశించారు.జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి , హేమంత్ పాటిల్, అపూర్వ చౌహాన్, శ్రీనివాస్ రెడ్డి, రవి కిరణ్, ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్,చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, ప్రత్యేక ఉప కలెక్టర్ రాములు నాయక్, ఎస్ఈ, ఈ ఈ లు సమావేశంలో పాల్గొన్నారు.

## సంతోషిమానగర్ లో.. ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం తొలగింపు

**మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి, అధికారులకు స్థానికుల కృతజ్ఞతలు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని సంతోషిమానగర్ లో గత కొంత కాలంగా ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని ట్రాన్స్ కో అధికారులు తొలగించారు. స్థానికులు ఈ సమస్యను బీఆర్ఎస్ నాయకుడు మారెడ్డి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళడంతో ఆయన స్పందించారు. వెంటనే ఆయన ఈ సమ స్యను పరిశీలించారు. ఇక్కడ గత మూడు సంవత్సరాలుగా దేవీ మండపాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామని, మండపానికి అడ్డుగా విద్యుత్ తీగలు ఉన్నాయని, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉండి, ప్రమాదకరంగా పరిణ మించిన ఈ ఎలక్ట్రికల్ పోల్ ను ఇక్కడి నుంచి తొలగించి, వేరే స్థానంలో ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు మారెడ్డి రాజ శేఖర్ రెడ్డిని కోరారు. ఈ సమస్యను వెంటనే ఆయన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశే ఖర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఎఇ శ్రీనివాస్, డిఈ అన్వర్ లు తమ సిబ్బందిని రప్పించి వారి సహాయంతో సదరు విద్యుత్ స్తంభాన్ని అక్కడ నుంచి తొలగించి, వేరే స్థానంలో ఏర్పాటు చేశారు. కాలనీలో ప్రమా దకరంగా మారిన విద్యుత్ స్తంభం సమస్య ను పరిష్కరించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి, సహకరించిన బీఆ ర్ఎస్ నాయకుడు మారెడ్డి రాజశేఖర్ రెడ్డిలకు, ట్రాన్స్ కో అధికారులకు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని వరద ముంపు కాలనీలలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేలపాటి రామారావు, గణేష్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఇటీవల కురుస్తున్న భారీ వర్షాల మూలంగా వరద ముంపుకు గురైన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శివారు కాలనీలలో యూత్ కాంగ్రెస్ నాయకులు పి. గణేష్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావులు అధికారులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. టి. పిసిసి ప్రచార కమిటి ఛైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ ఆదేశాలతో వరద ముంపు ప్రాంతాలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నామని శివారు కాలనీల వరద ముప్పు సమస్యలకు శాశ్వత పరిష్కారం చేకూరే విధంగా మధు యాష్కి గౌడ్ సహకారంతో తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీల వాసులతో చర్చించి సమస్యకు పరిష్కార మార్గాలు చేపడతామని తెలిపారు.

## దెర్మా క్లినిక్ అప్లికేషన్ జెన్లీ క్యూను ప్రారంభించిన, ఒలివా ?




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశ అత్యంత విశ్వసనీయ డెర్మటాలజీ ఆధారిత సౌందర్య క్లినిక్‌ల చెయిన్ అయిన ఒలివా క్లినిక్స్, ఎల్లప్పుడూ ఒకే ఒక ప్రధాన వాగ్దానానికి కట్టుబడి ఉంది %-% క్లయింట్లు కని పించే,శాశ్వత ఫలితాలతో యవ్వనంగా అనిపించడానికి, యవ్వనంగా కనిపించడానికి సహాయం చేయడం. ఈ రోజున సంస్థ ఆ వాగ్దానాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక మార్గదర్శక కార్యక్రమం %-%జెన్లీ క్యూను ప్రారంభించింది. డీఎన్ఏ ఇన్‌సైట్స్ శక్తిని ఉపయోగించి చేసే దిద్దుబాటు, నివారణ అనేది చర్మం, జుట్టు, శరీర సంరక్షణను అందిస్తుంది.

తన సిగ్నేచర్ వి డిస్కవర్ 5-దశల కన్సల్టేషన్‌కు డీఎన్ఏ ఇన్‌సైట్స్ కచ్చితత్వాన్ని జోడించడం ద్వారా, ఒలి వా భారతదేశంలో జన్యు స్థాయిలో సంరక్షణను వ్యక్తిగతీకరించిన మొట్టమొదటి మెడికో-ఎస్తెటిక్ క్లినిక్ చెయిన్‌గా అవతరించింది. ఈ పురోగతి క్లయింట్లు యంగ్‌గా అనిపించడం, యంగ్‌గా కనిపించడం అనే లక్ష్యాలను వేగంగా సాధించడమే కాకుండా, వారి బయాలజీ కోసం ప్రత్యేకంగా నిర్మించిన దిద్దుబాటు, నివారణ రోడ్ మ్యాప్‌ల ద్వారా వాటిని నిలబెట్టుకుంటుందని నిర్ధారిస్తుంది. జెన్లీ క్యూ వెనుక ఉన్న సైన్స్

ప్రతి వ్యక్తి చర్మం, జుట్టు, శరీర సమస్యలు చుట్టూ ఉండే పరిస్థితులు, జన్యుశాస్త్రం రెండింటి ద్వారా రూపొం దించబడతాయి. జీవనశైలిని సర్దుబాటు చేయగలిగినప్పటికీ, డీఎన్ఏ అనేది స్థిరమైన బ్లూప్రింట్‌గా ఉంటుంది. ఒలివా క్లినిక్స్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖ సింగ్ ఇలా అన్నారు:

“వ్యక్తిగతీకరణలో కచ్చితత్వం కేవలం లక్షణాల గురించి కాదు, కొలవగల బయాలజీ గురించి. ఈ విషయంలో మేము మరింత లోతుగా వెళ్తాం. కొల్లాజెన్ క్షీణత, పిగ్మెంటేషన్, వాపు, జీవక్రియ ప్రక్రియలను ప్రభావితం చేసే ధృవీకరించబడిన జన్యు గుర్తులను మేం విశ్లేషిస్తున్నాం. ఇది మా చర్మవ్యాధి నిపుణులు దిద్దుబాటు మాత్రమే కాకుండా అంచనా వేసే,తద్వారా నివారణాత్మక మైన జోక్యాలను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది. ఇది ప్రతి వ్యక్తికి నిజంగా ప్రత్యేకమైన ఆధారాల ఆధారిత సంరక్షణ.”

# పండుగ పేరుతో బస్‌ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండికి వి.హెచ్.పి వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదసరా పండుగ సందర్భంగా బస్ ఛార్జీల పెంపును ఉపసంహరిం చుకోవాలని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు విహెచ్‌పి రాష్ట్ర శాఖ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండికి వినతి పత్రం సమర్పించింది. తెలంగాణ ప్రాంత ప్రజలకు దసరా పండుగ అతి పెద్ద పండుగ అని, ఈ పండుగ సందర్భంగా ప్తరి ఇంటినుండి ఆడపల్లి బతుకమ్మ ఆడటానికి తన పుట్టింటికి వెళ్లడం ఆనవాయితీ, కానీ పండుగ వేళ ఆర్టీసి వారు ప్రత్యేక బస్సుల పేరుతో బస్ ఛార్జీలను పెంచడం హిందువుల పండుగ సంతోషాన్ని దూరం చేసే చర్యగా తాము భావిస్తున్నామన్నారు. ఒక వైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెబుతు మరో వైపు ప్రత్యేక బస్సుల్లో చార్జీలు పెంచి హిందువులను దోపిడీ చేస్తున్నారని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని విహెచ్‌పి ప్రతినిధులు కోరారు. దసరా పండగకు ప్రజలు తమ స్వస్థలాలకు వెళ్లడానికి సాధారణ రోజు వారి ఛార్జీలతో అదనపు బస్సులను నడపాలని ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి డా. రావినూతుల శశిధర్, రాష్ట్ర అధ్యక్షులు నర్సింహ్మమూర్తిలు ఎండి సజ్జన్నార్‌ను కోరుతు వినతి పత్రం సమర్పించారు.

# రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



సందడి చేసిన కళాకారులు, మహిళలు







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 23: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరుగుతున్న బతుకమ్మ ఉత్సవాలు మూడవ రోజు ఘనంగా కొనసాగాయి. తెలంగాణ సాంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించేలా మహిళలు, యువతులు రంగురంగుల చీరలతో హాజరై పూల బతుకమ్మలను ఆడిస్తూ, పాడుతూ వేడుకలను ఆహ్లాదకరంగా జరిపారు.

ఈ సందర్భంగా జానపద గీతాలు, నృత్యాలు, బతుకమ్మ పాటలతో వేదిక కళకళలాడింది. పాల్గొన్న కళాకారులు తెలంగాణ పల్లె వాతావరణాన్ని సజీవం చేశారు. జానపద గాయని నారాయణమ్మ బతుకమ్మ పాటలను పాడుతూ సందడి చేశారు. ఆమె పల్లె గీతాల్ని పాడుతూ ఉంటే మహిళలు బతుకమ్మ ఆడారు. మంగళవారం సావిత్రి బాయి ఫూలే ఫౌండేషన్ మహిళలు బతుకమ్మ ఆడారు.

ఈ కార్యక్రమానికి హాజరైన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి కళాకారులను అభినందించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ఈ బతుకమ్మ పండుగను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శాఖ కృషి చేస్తుందని ఆయన అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక అని, ఆచారాలు, సంప్రదాయాలను కొత్త తరాలకు పరిచయం చేసే వేదికగా నిలుస్తుందని డైరెక్టర్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. వేడుకల్లో పాల్గొన్న మహిళలు బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ పండుగ ద్వారా తెలంగాణ ఆచారాలు, సంప్రదాయాలు కొత్త తరాలకు పరిచయం అవుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోభారీ సంఖ్యలో ప్రజలు హాజరై వేడుకలను వీక్షించడంతో రవీంద్రభారతి ప్రాంగణం పూలతో నిండిన వనంలా అలరించింది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని, వారి సమస్యల పరిష్కారంతోపాటు, ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు సాయశక్తుల కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం దుర్గాదేవి ఉత్సవాల భాగంగా నవరాత్రి వేడుకల్లో పాల్గొనాలని ఆయన్ని ఆహ్వానించారు.

## చివరి మజిలీనిలో గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించటం మన సంప్రదాయం : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : చనిపోయినవాళ్లను దేవుళ్లతో సమానం అంటారని, చివరి మజిలీనిలో వాళ్లకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించటం మన సంప్రదాయమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. మంగళవారం 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని వైకుంఠ ధామాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో వైకుంఠ ధామాలను అభివృద్ధి పరిచామన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే భగత్ సింగ్ నగర్ వైకుంఠ ధామంలో అనేక మౌళిక వసతుల కల్పించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా స్మశాన వాటికలో పెరిగిపోయిన చెట్ల పొదలను తొలగింపుతో పాటు అన్నీ రకాల వసతులను ఏర్పాట్లు చేస్తామన్నారు. నీటి సౌకర్యం, స్నానాల గదుల నిర్మాణం, కాపలాదారుడి ఏర్పాటు, దహన వాటిక, వాచ్ మెన్ రూమ్, వాహనాల పార్కింగ్, గ్యాలరీ వంటి వసతులు కల్పించి, చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేలా అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ కిష్టప్ప, డీఈ విశాలాక్షి, ఏఈలు అశోక్ కుమార్, నాగరాజు, కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు దేగ కృష్ణమూర్తి, సదానంద్, చింతల్, చంద్రా నగర్, భగత్ సింగ్ నగర్, దుర్గయ్య నగర్, రంగా నగర్, స్టార్ లైట్ అపార్ట్మెంట్, స్ఫూర్తి నగర్, ఆదర్శ్ నగర్, వైఎంఎస్ కాలనీ, సాయి కాలనీ, శివా నగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మలు నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు కుమారి దేవి చండీ హెూమంలో పాల్గొన్నారు. హెూమం అనంతరం ఆయన మాట్లాడుతూ విజయదశమి మహెూత్సవంలో భాగంగా రెండవ రోజు కుమారి దేవి అమ్మవారు అనుగ్రహిస్తుందని, కుమారి దేవి అమ్మవారు వివాహం కాని వారికి ఆ తల్లి అనుగ్రహంతో వారికి పెళ్లి అవుతుందని అలాగే ఎలాంటి దోషాలు ఉన్నా, కుజ దోష నివారణ జరుగుతుందన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎవరైతే వివాహం కాని వారికి వివాహం జరిగి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని, కుజదోష నివారణ జరగాలని ఈ ఆరాధనలో పాల్గొని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ప్రజలందరూ కూడా వేలాదిగా పాల్గొన్నారు. ఓ పక్కన ప్రసాదాలతో మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి మహెూత్సవం అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, బొర్రా అశోక్, నిజాంపేట్ గ్రామ పెద్దలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# మోకాలి శస్త్రచికిత్స తర్వాత జాతీయ క్రీడల్లో రజత పతకం

**-శిక్షణలో ఉండగా పూర్తిగా దెబ్బతిన్న ఏసీఎల్ -సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స, ఫిజియోథెరపీ -కోలుకుని క్రీడల్లో తిరిగి మెరిసిన యువతి**

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి:చిన్ననాటి నుంచే సెపక్‌తక్రా ఆటగాళ్లలో ఒకరుగా ఎదిగారు నవత. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను ప్రాతినిధ్యం వహించేందుకు సిద్ధమవుతున్న ఆమె, 2024 ఆసియా క్రీడల్లో పాల్గొనాలనే లక్ష్యంతో గోవాలో శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. అయితే, శిక్షణ సమయంలో మోకాలికి తీవ్ర గాయం ఏర్పడింది. ఆ గాయాన్ని అధిగమించి, మళ్లీ తిరిగి బరిలోకి దిగి ఈసారి జాతీయ స్థాయిలో రజత పతకాన్ని గెలుచుకున్నారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ఆర్థ్రోస్కోపి, జాయింట్ రీప్లేస్‌మెంట్ మరియు స్పోర్ట్స్ సర్జన్ డాక్టర్ హరిప్రకాష్ ఆమె చికిత్స గురించి వివరించారు.

"నవత శిక్షణలో ఉండగా మోకాలికి తీవ్రమైన గాయం అయ్యింది.నొప్పి ఎక్కువగా ఉండటంతో, ఇంటర్నెట్‌లో అన్వేషించి మమ్మల్ని సంప్రదించారు .పరీక్షల తర్వాత ఆమెకి ఉన్న గాయం %-%పూర్తిగా నాశనమైన ఏసీఎల్ (యాంటీరియర్ క్రూషియేట్ లిగమెంట్) అని నిర్ధారించాం. ఇది మోకాలిలో ప్రధాన లిగమెంట్‌లలో ఒకటి. గాయం తీవ్రంగా ఉండటంతో శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది.

మొదట వాపు తగ్గేందుకు రెండు వారాల పాటు వేచి ఉన్నాం. అనంతరం ఆమె తన మోకాలిలో ఉండే మరో లిగమెంట్‌ను తీసుకుని మళ్లీ అమర్చాం. ఫిజియోథెరపీ తర్వాత ఆమె పూర్తిగా కోలుకుని తిరిగి ఆటను ప్రారంభించారు. అంతకుమించి, జాతీయ స్థాయిలో పతకం సాధించడం ఆనందదాయకం. తొడ నుండి లిగమెంట్ తీసుకుంటే శరీరానికి ఎలాంటి హాని ఉండదు. పైగా శరీరం త్వరగా అంగీకరిస్తుంది. కృత్రిమ లిగమెంట్లను ఉపయోగిస్తే అంగీకారం కొంత ఆలస్యం అవుతుంది. ఒకటి కంటే ఎక్కువ లిగమెంట్లు దెబ్బతినినప్పుడు మాత్రమే కృత్రిమ లిగమెంట్లు ఉపయోగిస్తాం. గాయాలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. అప్పుడు ఏసీఎల్ మాత్రమేనా, లేక మెనిస్కస్ గానీ, కార్టిలేజ్ గానీ దెబ్బతిన్నాయా అన్నది తెలుసుకోవచ్చు. లిగమెంట్ గాయాలు అయితే వాపు తగ్గిన తర్వాతే శస్త్రచికిత్స చేస్తాం. శస్త్రచికిత్స తర్వాత ఫిజియోథెరపీ కూడా ఎంతో కీలకం" అని డాక్టర్ హరిప్రకాష్ తెలిపారు.




"తిరిగి ఆడగలనని అనుకోలేదు" %-% నవత

"ఆసియా క్రీడలలో ఆడే అవకాశానికి చాలా ఉత్సాహంగా గోవాలో శిక్షణలో పాల్గొన్నాను. కానీ అక్కడ మోకాలికి గాయం కావడంతో ఎంతో షాక్‌కి లోనయ్యాను. వెంటనే బెస్ట్ స్పోర్ట్స్ సర్జన్ ఎవరో ఇంటర్నెట్‌లో వెతికాను. అప్పుడే కిమ్స్‌లో డాక్టర్ హరిప్రకాష్ పేరును చూశాను. మా సొంత ఊరు ఇక్కడే కావడంతో వెంటనే ఆస్పత్రికి వచ్చి చూపించుకొని శస్త్రచికిత్స చేయించుకున్నాను.ఆ తర్వాత ముంబైలో ఆదాయపన్ను శాఖలో ఉద్యోగం రావడంతో ఫిజియోథెరపీకి ఎక్కువ సెలవులు తీసుకోలేకపోయాను. అందువల్ల కోలుకోవడానికి సుమారు 8%-%10 నెలలు పట్టింది. తర్వాత నెమ్మదిగా తిరిగి ప్రాక్టీస్ మొదలుపెట్టాను. 2024 అక్టోబర్, నవంబర్ నెలల నుంచి తిరిగి శిక్షణ కొనసాగించాను. సెపక్‌తక్రా అనేది లెగ్ వాలీబాల్ లాంటి ఆట. చెయ్యి తాకితే ఫౌల్ అవుతుంది. మోకాళ్లతో ఎక్కువ పనివుంటుంది. అటువంటి ఆటను మోకాలి శస్త్రచికిత్స తర్వాత మళ్లీ ఆడగలనని నేను అనుకోలేదు. కానీ డాక్టర్ చేసిన శస్త్రచికిత్స విజయవంతంగా జరగడంతో నేను పూర్తిగా కోలుకుని జాతీయ స్థాయిలో పతకం సాధించగలిగాను" అని నవత ఆనందం వ్యక్తపరిచారు.

## ఈనెల 28న అహింసా శాకాహార ర్యాలీ

**-మహాకరుణ అహింసా శాకాహార ర్యాలీని విజయవంతం చేయాలి**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23)ః పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28న మహాకరుణ అహింసా శాకాహార ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ జిల్లా అధ్యక్షులు నడిమోళ్ల శంకర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... మూగజీవాలను ప్రతి ఒక్కరు సంరక్షించుకోవాలని సూచించారు. చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్ నుంచి ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12ః30 గంటల వరకు ర్యాలీ ఉంటుందని, మధ్యాహ్నం 12ః30 గంటల నుంచి 1గంటల సామూహిక ధ్యానం 1గంటల నుంచి 1ః30గంటల వరకు అతిథుల సందేశాలు తదనంతరం ధ్యాన ప్రసాదం ఉంటుందన్నారు. ఈకార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. అహింసా శాకాహార ర్యాలీలో హాజరై లోకకళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నాలని సూచించారు. ఈసమావేశంలో నాయకులు ప్రభాకర్, తాజోద్దీన్ తదితరులు ఉన్నారు.